Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

P.V.Narayana
(S) 0891-2515158
74519 19119
NEELAM & SON'S
Ayurvedic & Homoeo
Dondaparthy, Akkayyapalem Main Road,
Opp. R.K.Vegetable Bazar,
Visakhapatnam-530 016
Email: neelamsons1930@gmail.com
THE ART OF LIVING

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 106 విశాఖపట్నం, 01 ఫిబ్రవరి 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## డీఎస్సీకి ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్




ఇవాళ అమరావతిలో సమావేశమైన ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో ఎన్నికల పలు ఉద్యోగ నియామకాలతో పాటు పలు నియామకాలకు ఆమోద ముద్ర వేసింది. అలాగే వచ్చే నెలలో అమలు చేసే సంక్షేమ పథకాల నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే రాష్ట్రంలో పలు భూకేటాయింపులకు కూడా ఆమోదం తెలిపింది. తాజాగా పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదించిన ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేసింది.

ఏపీలో త్వరలో 6100 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహణకు కేబినెట్ ఇవాళ ఆమోద ముద్ర వేసింది. ముందుగా టెట్ నిర్వహించి అనంతరం డీఎస్సీ పరీక్షను నిర్వహిస్తారు. అలాగే రాష్ట్రంలోని 13,171 గ్రామ పంచాయితీల్లో గ్రేడ్ 5 కార్యదర్శుల నియామకానికి ఆమోదం తెలిపింది. అటవీ శాఖ లో మరో 689 పోస్టులు ఏపీపీఎస్సీ ద్వారా భర్తీకి కూడా ఆమోదం తెలిపింది.మరోవైపు ఫిబ్రవరి 16 తేదీన చేయూత పథకం నాలుగో విడత కింద మహిళలకు ఇచ్చే నిధులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా 26.98 లక్షల మంది మహిళలకు 5 వేల కోట్లు అందిస్తారు.

అలాగే విశ్వ విద్యాలయాల్లో బోధనేతర సిబ్బంది ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.అలాగే ఏపీలో విద్యుత్ సంస్థలు రూ.1500 కోట్ల రుణ సేకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రీన్ కో, జిందాల్ నియో ఎనర్జీ సహా వివిధ సంస్థ లకు సౌర పవన విద్యుత్ ప్రాజెక్టులకు భూ కేటాయింపులకు ఆమోదముద్ర వేసింది. అలాగే అప్పర్ సీలేరు వద్ద హైడ్రో ఎలక్ట్రిక్ పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

మరోవైపు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి ఐబీ సిలబస్ అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే విద్యార్థులకు అన్ని స్కూళ్లలో రాష్ట్ర సిలబస్ తో పాటు ఐబీ కూడా అందుబాటులో ఉంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో సహజ వాయువు పై పన్నును 24 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని కేబినెట్ నిర్ణయించింది. ఏపీ లెజిస్లేచర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## సీతమ్మధార తహశీల్దార్ నూతన కార్యాలయ భవనం ప్రారంభం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సమకూర్చిన నిధులు, దాతలు అందించిన ఆర్థిక సహాయంతో ఆధునిక హంగులతో తీర్చిదిద్దిన సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున బుధవారం ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయ ఆధునికీకరణ పనులు చేపడతామని స్థానిక అధికారులు తెలిపిన వెంటనే రూ.5 లక్షలు మంజూరు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వ నిధులకు తోడుగా స్థానిక దాతలు కొంతమేర ఆర్థిక వనరులు సమకూర్చేందుకు ముందుకు వచ్చారని, ఆయా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. జిల్లా యంత్రాంగం, దాతలు అందజేసిన వివిధ రకాల నిధులతో కార్యాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దామన్నారు. కార్యాలయ సిబ్బందితో పాటు ప్రజల సౌకర్యార్థం అదనపు వసతులు, హంగులను సమకూర్చినట్లు చెప్పారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమష్టి కృషితోనే అభివృద్ధి ఫలాలు సాధ్యమవుతాయని, ఇందుకు గతంలో ప్రారంభించుకున్న గాజువాక, ప్రస్తుత సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయాలే

(మిగతా 2లో)

## జ్ఞానవాపి మందిరంలో పూజలకు అనుమతి



జ్ఞానవాపి కేసులో సంచలనాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే ఏఎస్ఐ సర్వే నివేదికలో నివ్వెరపోయే నిజాలు బయటకు రాగా.. లేటెస్ట్‌గా జ్ఞానవాపి మసీదులో పూజలు చేసుకునేందుకు హిందువులకు అనుమతి ఇచ్చింది వారణాసి కోర్ట్. అంతేకాదూ వారం రోజుల్లో పూజలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. సీల్ చేసిన 10 సెల్లార్లలో హిందూ దేవతల ప్రతిమలకు పూజలకు ఏర్పాట్లు చేయాలని పేర్కొంది. మరోవైపు పూజలు ప్రారంభిస్తామని ప్రకటించింది కాశీ విశ్వనాథ్ ట్రస్ట్. హిందువుల తరపు న్యాయవాది విష్ణు శంకర్ జైన్ దీనిపై స్పందించారు. "కేసులో మలుపు" ఇది అని,"చారిత్రాత్మక తీర్పు" అని పేర్కొన్నారు.

ప్రభుత్వ సమ్మతి కోసం తాము ఆర్డర్ కాపీని జిల్లా మేజిస్ట్రేట్‌కు పంపామని జైన్ తెలిపారు. ఏడు రోజుల్లో పూజలు ప్రారంభమవుతాయని పేర్కొన్న జైన్, పూజ ఎలా చేయాలో కాశీ విశ్వనాథ ఆలయ ట్రస్ట్ నిర్ణయిస్తుందని చెప్పారు. త్వరలోనే న్యాయ పోరాటం పూర్తి చేసి విజయం సాధిస్తామని

(మిగతా 2లో)

## మిలాన్‌కు బీచ్ తీర ప్రాంతాన్ని సుందరీకరించండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో మిలాన్-2024 నిర్వహిస్తున్న సందర్భంగా బీచ్ తీర ప్రాంతాన్ని సుందరీకరించాలని జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మిలాన్ 2024 కార్యక్రమాలు ఫిబ్రవరి 19 నుండి 27 వరకు ఆర్.కె.బీచ్ లో విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా జరుగనున్నందున ఆ ప్రాంతాన్ని నేవల్ అధికారులు కెప్టెన్ దివాకర్, నేవల్ కోస్టల్ బ్యాటరీ ఆఫీసర్ ఇన్చార్జ్ మనోజ్ కుమార్ తో కలిసి పరిశీలించడంతోపాటు మిలాన్ కార్యక్రమం వివరాలను కమీషనర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిలాన్ 2024 కార్యక్రమాలు ఫిబ్రవరి 19 నుండి 27వ తేదీ వరకు జరుగనున్నందున, బీచ్ తీర ప్రాంతంలో సుందరీకరణ పనులు చేపట్టి ఆకర్షణంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 50 దేశాలు ఈ కార్యక్రమాలలో పాల్గొననున్నందున, నగరానికి విచ్చేయబోవు అతిథులకు నగర సుందరీకరణతో ఆహ్లాదం కల్పించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్.కె.బీచ్ రోడ్డులో అవసరమైన చోట్ల రోడ్లు మరమ్మత్తులు, గోడలకు పెయింటింగు, ఎలక్ట్రికల్ స్తంభాలకు తుప్పును తొలగించి ఆకర్షణమైన పెయింటింగ్ వేయించాలని, పనిచేయని సీసీ కెమేరాలు మరమ్మతులు చేపట్టాలని, ఆకర్షణమైన లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు బి.టి. రోడ్లలో జీబ్రా క్రాసింగ్ మార్కింగ్, పార్కింగ్ కొరకు రోడ్డు మ్యాపింగ్ మొదలైన ఏర్పాట్లను

(మిగతా 2లో)

## ఏయూ తెలుగు విభాగంలో మాలతీ చందూర్ పై జాతీయ సదస్సు




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో డా మాలతీ చందూర్ జీవితం సాహిత్యం పై జాతీయ సదస్సు నిర్వహించబడింది ముందుగా అతిధులు మాలతీ చందూర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన ప్రారంభసభకు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధి గా ఆంధ్ర విశ్వకళాపరిషత్ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.విజిడి ప్రసాదరెడ్డి, విశిష్ట అతిథి గా ఆర్ట్స్ & కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు, గౌరవ అతిథిగా ప్రముఖ కథకులు ద్విభాస్యం రాజేశ్వరరావు, ఆత్మీయ అతిథి గా ఆచార్య వెలమల సిమ్మన్న కీలకోపన్యాస కర్తగా మద్రాస్ విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య విస్తాలి శంకరరావు హాజరయ్యారు.

వైస్ చాన్సలర్ ఆచార్య పి విటిడి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆశావహ దృక్పథం తో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని అందుకు ఎందరికో స్ఫూర్తిదాయకమై మాలతీ చందూర్ లాంటి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సహజంగా వ్యక్తులు భూత కాలాన్ని తలుచుకొని బాధపడేవారు వర్తమాన కాలాన్ని తలచుకొని బాధపడేవారు, భవిష్యత్ కాలాన్ని తలచుకొని బాధపడేవారు ఉంటారని కానీ కొంతమంది వీటి గురుంచి బాధపడక సమాజానికి ఏదోచేయాలని పరితపిస్తారని అలా పరితపించి బాధపడేవారికి ఓదార్పునందిస్తూ తన రచనల ద్వారా నిత్యచైతన్యాన్ని కలిగించిన మహనీయురాలు మాలతీ చందూర్ అని కొనియాడారు. విద్యార్థులు ప్రగతి పదం వైపు అడుగులు వేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు

(మిగతా 2లో)

## బాధ్యతలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా కె. మయూర్ అశోక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జేసీగా పనిచేసిన ఆయన జిల్లాకు బదిలీపై వచ్చారు. విజయనగరం నుంచి ప్రత్యేక వాహనంలో విశాఖపట్టణం వచ్చిన ఆయన ముందుగా జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జునను ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో పలు అంశాలపై మాట్లాడారు. సుమారు గంట సేపు వివిధ అంశాలపై వారిద్దరూ చర్చించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ తన ఛాంబర్ కు చేరుకొని ఉదయం 11.49 గంటలకు ఫైల్ పై సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా పలువురు జిల్లా ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధిపతులు జేసీని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్, జిల్లా రిజిస్ట్రార్ సృజన, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, తహశీల్దార్లు, ఇతర అధికారులు జేసీని కలిసిన వారిలో ఉన్నారు.

ఈ సందర్భంగా

(మిగతా 2లో)

## ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో టిడ్కో ద్వారా భారీ గా గృహాల పంపిణి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గం దబ్బందలో 1920 గృహాలుతో పాటుగా మరొక అయిదు ప్రాంతాలలో నిర్మిస్తున్న 2160 గృహాలు మొత్తము మీదుగా 4080 గృహ సముదాయాలను ఫిబ్రవరి 2వ తారీఖున సాముహిక గృహ ప్రవేశాలు జరపాలనే దిశగా జరుగు తున్న ప్రారంభోత్సవ ఏర్పాట్లను ముందస్తుగా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలనా కార్యక్రమములో పాల్గొన్న టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్,ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలనే దిశగా ఏ.పి.టిడ్కోఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ఫిబ్రవరి 2వ తారీఖున ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో 4080 గృహ సముదాయాలను


(మిగతా 2లో)

## పోలీసు వ్యవస్థ పైబాబు ఫైర్



రాష్ట్రంలో పోలీసు శాఖ పతనమవుతున్నా కట్టడి చేయలేని డీజీపీ తక్షణమే స్వచ్ఛంద పదవీ విరమణ చేయాలని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు డిమాండ్ చేశారు. ఏపీలో పాలనా వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమై, ఊరూరా జగన్

(మిగతా 2లో)



# క్రమ శిక్షణతో చక్కని జీవితం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** క్రమ శిక్షణతో చక్కని జీవితం పొందవచ్చని జిల్లా మహిళా,శిశు సంక్షేమ, సాధికారిత అధికారి ఎం ఎన్.రాణి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా బాలల సంరక్షణ విభాగం, మహిళా, శిశు సంక్షేశాఖ బాలికలకు బాల్య వివాహాలు మీద అవగాహన కల్పించారు. బాలికలకు సంబంధించిన చట్టాలు గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. జిల్లా మహిళా,శిశు సంక్షేమ, సాధికారిత అధికారి ఎం ఎన్.రాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలను, ఆరోగ్య పరంగా వచ్చే సమస్యలను వివరించారు. చదువుకునే వయస్సులో విద్యార్జన పట్ల శ్రద్ధ వహించాలని, జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని అన్నారు.జిల్లా బాలల సంరక్షణ అధికారి ఏ సత్యనారాయణ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణ మీద అవగాహన కల్పించారు. చెడు స్పర్శ, మంచి స్పర్శ గూర్చి అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాలికలు అందరూ చదువుకొని తల్లదండ్రులుకు , అధ్యాపకులు కు మంచి పేరు తీసుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది ,జిల్లా బాలల సంరక్షణ విభాగం సంరక్షణ అధికారులు పి. శ్రీధర్ , ఎన్ ప్రసాద రావు, ఎం ఎ నాయుడు ,సోషల్ వర్కర్ ఎస్.దేవి , కౌన్సిలర్ జి తవిటి నాయుడు,అవుట్ రీచ్ వర్కర్స్ ఆర్. హరికృష్ణ, బి. అనీల్ పాల్గొన్నారు.

# ప్రజల చెంతకే వైద్యం : పీతల గోవింద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో సచివాలయం 1086146 పిఠాపురం కాలనీ పార్కులో గల జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీతల గోవింద్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ & 22వ వార్డు అధ్యక్షులు పాల్గొని కార్యక్రమంలో మాట్లాడుతూ పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యం వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిది, అలాగే కార్యక్రమంలో నూతనంగా వచ్చిన 25 లక్షల ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు రావలు, కుదాభాష, సంయుక్త బిఎల్ఎ శశికళ గారు, రమేష్‌లు, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడుదాం - ఆంధ్ర రాష్ట్ర స్థాయి క్రీడల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)::** ఫిబ్రవరి 6 నుంచి 10వ తేదీ వరకు విశాఖపట్టణం వేదికగా జరగనున్న రాష్ట్ర స్థాయి ఆడుదాం - ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు రానున్న నేపథ్యంలో వారు బస చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. క్రీడా మైదానాలను పరిశీలించి ఏమైనా చర్యలు చేపట్టాల్సి ఉంటే త్వరితగతిన చేపట్టాలని చెప్పారు. బుధవారం నూతన జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తన ఛాంబర్లో జిల్లా రెవెన్యూ అధికారి, విశాఖపట్టణం, భీమిలి ఆర్డీవోలు, డి.ఎస్.డి.వో.లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా స్థాయి ఆడుదాం - ఆంధ్ర క్రీడాపోటీల నిర్వహణ, ఇతర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అందరూ సమన్వయం వ్యవహరించి రాష్ట్ర స్థాయి క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూచించారు. నిర్వహణాపరమైన లోపాలు లేకుండా చూసుకోవాలని, ఎవరికీ ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. టిడ్కో కాలనీలు, జీవీఎంసీ కమ్యూనిటీ భవనాల్లో క్రీడాకారులకు వసతి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. భోజనాలు, ఇతర సదుపాయాల కల్పనలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, విశాఖపట్టణం, భీమిలి ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, డి.ఎస్.డి.వో. జూన్ గ్యాలియెట్ పాల్గొన్నారు.

| | |
|---|---|
| గురువారం 01-02-2024 | |
| శోభకృత్ నామ సంవత్సరము | |
| ఉత్తరాయణం , హేమంత ఋతువు | |
| పుష్య మాసం | |
| తిథి | : బ. షష్ఠి ఉ. 10.38 |
| నక్షత్రం | : చిత్త రా. 12.16 |
| వర్జ్యం | : ఉ. 06.52 ల 08.36 |

# కాలుష్య రహిత జిల్లాగా అనకాపల్లి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఎటువంటి కాలుష్యాలు లేకుండా చర్యలు చేపట్టి అనకాపల్లి జిల్లాను కాలుష్య రహిత జిల్లాగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పర్యావరణ ప్రణాళికపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఘన ద్రవ విద్యుత్ సాంకేతిక వ్యర్థాలు ఈ వేస్టులతోపాటు ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ కు తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. నీరు, ధ్వని కాలుష్యాలను సైతం మోతాదు దాటకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలుష్యాన్ని తగ్గించే లేదా పారద్రోలే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు పారిశ్రామిక ప్రాంతంలోనే కాకుండా అన్ని పట్టణాలు గ్రామాల్లో చేపట్టాలన్నారు. కాలుష్యం లేకుండా ఉండాలంటే లేదా తగ్గించాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమల యాజమాన్యాల ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా పర్యావరణహితమైన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శక అనుసరించి ప్రణాళిక ఉండాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఉన్న అనకాపల్లి జోనల్ జీవీఎంసీ ఎలమంచిలి నర్సీపట్నం పురపాలక సంఘాలలో సమీకరించిన 450 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను జిందాల్ ప్లాంట్ కు నందున అదేవిధంగా గ్రామాలలో వ్యర్థాలను కూడా సేకరించి పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ విషయమై మేజర్ పంచాయతీలలో వర్క్ షాపులు నిర్వహించాలన్నారు. అంతేకాకుండా నాయకులకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు లేబరేటరీలకు చెందిన బయో మెడికల్ వ్యర్థాలను, ఎలక్ట్రిక్ వ్యర్థాలను (ఈ-వేస్ట్) నిర్వహణపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వివిధ రకాల రసాయన చెడు వాసనలను తగ్గించే మొక్కలు చెట్లు ఆయా ప్రాంతాల్లో నాటే ఏర్పాట్లు చేయాలన్నారు. నీటి కాలుష్యంపై అప్రమత్తతతో ఉండాలని మునిసిపల్ పంచాయితీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక వ్యర్థాలు, స్టోన్ క్రషర్ల వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించేందుకు సామాజిక అడవుల పెంపకం, మొదలగు చర్యలు చేపట్టాలన్నారు. వాహనాలు లౌడ్ స్పీకర్ల ద్వారా కలిగే అవసరం ఎంతైనా ఉందని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జిఎం శ్రీధర్ జివిఎం సి జోనల్ కమిషనర్ ఎస్ వెంకటరమణ డిఎంహెచ్వో డాక్టర్ ఎ హేమంత్ జిల్లా నీటిపారుదల ఈఈ ఏ.త్రినాధం,పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ పంచాయతీ రాజ్ ఈఈ వీరు నాయుడు ఏపీఐఐసీ డిప్యూటీ జెడ్ ఎం ఏ కిషోర్ డిపిఓ ఆర్. శిరీష రాణి డీఎస్ఓ కేపీఎల్ఎన్ మూర్తి డిఎఫ్ఓ జి లక్ష్మణ్ డి.ఎస్.పి ఏడి మైన్స్ టి. సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డీఆర్‌డీఏ వెలుగు ఉద్యోగుల ధర్నాకు దాడి రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మీ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు శాంతియుతంగా పోరాటం కొనసాగించాలని, మీ పోరాటానికి మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని డిఆర్డిఏ వెలుగు ఉద్యోగులకు తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక నెహ్రూచౌక్ జంక్షన్‌లో డీఆర్‌డీఏ వెలుగు సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన దీక్షా శిబిరాన్ని బుధవారం రత్నాకర్ సందర్శించి సంఫీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం ఎవరి హక్కులకు భంగం కలిగినా పోరాడి సాధించుకొనే హక్కు ఉందన్నారు. ఈ హక్కును ఉల్లంఘించే అధికారం ఏ ప్రభుత్వానికిగాని, అధికారులకుగానీ లేదన్నారు. మిమ్మల్ని భయభ్రాంతులను చేయడానికి, మీ పోరాటానికి నీరుగార్చేందుకు మిమ్మల్ని ఉద్యోగం నుంచి తొలగిస్తామని, ఎస్మా ప్రయోగిస్తామని చెప్పినా ఎవరూ భయపడాల్సిన పనిలేదని, ఎందుకంటే మరికొన్ని రోజుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వాన్నే ప్రజలు తేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రోడ్డుపైకి వచ్చి టెంట్‌వేసి ధర్నా చేపడితే తప్ప మీ సమస్యలు పరిష్కరించడానికి ఏ ప్రభుత్వం, అధికారి స్పందించి మీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొనే పరిస్థితులు ఉండవన్నారు. మీ సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమం చేస్తున్న పోరాటం ఏ వ్యక్తి మీదో, వైసీపీ పార్టీ మీదో కాదని ఈ ప్రభుత్వంపైనే అని, దీనికి ప్రభుత్వం తప్పక తలొగ్గి మీ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి దిగి రావాల్సిందే అన్నారు. మీరు చేస్తున్న పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సంఫీభావం తెలపాల్సిన బాధ్యత ఉందని రత్నాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీనివాసరావు, వై.బాలరాజు, బి.రామకృష్ణ, ప్రకాష్, సాయి రమేష్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం ప్రారంభం

ఉదాహరణలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానిక అధికారులు చూపిన చొరవ కూడా ప్రశంసనీయమని అన్నారు. ఈ ఆధునిక కార్యాలయం నుంచి ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలందించాలని అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ సూచించారు. రానున్నది ఎన్నికల కాలం కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండాలని, మంచి పనితీరు కనబరచి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

స్థానిక తహశీల్దార్ ఆనంద్ కుమార్, గ్రామీణ తహశీల్దార్ రమణయ్య, ఇతర రెవెన్యూ అధికారులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

### జ్ఞానవాపి లో పూజలకు అనుమతి

ఆయన తెలిపారు. ఈ ప్రాంగణాన్ని ఏ వ్యక్తి అయినా సందర్శించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కేసు వ్యాస్ కుటుంబానికి సంబంధించింది. వారి కుటుంబసభ్యులే 1993 వరకు నేలమాళిగలో పూజలు చేసేవారు. అయితే, గతంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో పూజలు నిలిపివేయబడ్డాయి. తాజాగా కోర్టు ఇచ్చిన తీర్పుతో తిరిగి పూజలు ప్రారంభంకానున్నాయి.

**హైకోర్టులో జ్ఞానవాపి మసీద్ కమిటీ సవాల్..**

అయితే ఈ తీర్పును హైకోర్టులో సవాల్ చేయనుంది జ్ఞానవాపి మసీద్ కమిటీ. జిల్లా కోర్టు ఆదేశాలను అలహాబాద్ హైకోర్టులో సవాలు చేస్తామని అంజుమన్ ఇంతేజామియా మసీదు కమిటీ తెలిపింది. దీనిని వ్యతిరేకిస్తూ, హిందువుల తరపు న్యాయవాది విష్ణు జైన్ అలహాబాద్ హైకోర్టు ముందు తమ వాదనలు వినిపించాలని కేవియట్ దాఖలు చేయనున్నారు. ఇదిలా ఉంటే జ్ఞానవాపి మసీదు కేసులో తదుపరి విచారణను వారణాసి కోర్టు ఫిబ్రవరి 6వ తేదీకి వాయిదా వేసింది.

**చరిత్ర ఇలా..**

హిందూ ఆలయాన్ని కూల్చి జ్ఞానవాపి మసీదును నిర్మించారని కొద్దిరోజుల క్రితమే భారత పురావస్తు శాఖ సంచలన సర్వేను విడుదల చేసింది. దీనికి సంబంధించిన 1500 పేజీల నివేదికను వారణాసి కోర్టులో సమర్పించింది. తెలుగు, కన్నడతో సహా నాలుగు భాషల్లో 36 శాసనాలు లభించినట్టు ఏఎస్ఐ వెల్లడించింది. కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని 1669లో మొఘల్ చక్రవర్తి ఔరంగాజేబ్ ధ్వంసం చేసి మసీదును నిర్మించారని హిందూ సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఔరంగాజేబ్ కాలంలో హిందూ ఆలయ స్థానంలో ఈ మసీదు నిర్మించారని, ఈ విషయాన్ని సర్వే నిర్వహించి తేల్చాలని కోరుతూ నలుగురు హిందూ మహిళలు పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన వారణాసి కోర్టు.. మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని ఉత్తర్వులిచ్చింది. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీల్ చేసిన వాజూఖానా ప్రాంతాన్ని మినహాయించి మసీదు ప్రాంగణమంతా కార్బన్ డేటింగ్, ఇతర పద్ధతుల ద్వారా శాస్త్రీయ సర్వే నిర్వహించాలని భారత పురావస్తు విభాగాన్ని ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో జ్ఞానవాపి మసీదులో ఏఎస్ఐ సర్వేను నిర్వహించింది.

### మిలాన్‌కు బీచ్ తీర ప్రాంతాన్ని సుందరీకరించండి

చేయాలని చీఫ్ ఇంజనీర్లను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు, బీచ్ రోడ్ లో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణతోపాటు, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అదనపు కమీషనర్, ప్రధాన వైద్యాధికారిని ఆదేశించారు. బీచ్ రోడ్లో అందమైన మొక్కలతో పాటు పచ్చదనాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు.

తదుపరి గ్రీన్ పార్క్ నుండి సెవెన్ హిల్స్ ఆసుపత్రి వరకు జరుగుచున్న రోడ్డు విస్తరణ, ఫుట్పాత్ పనులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

అనంతరం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి 15 రోజుల్లోగా అన్ని పనులను పూర్తి చేసి, అందంగా తీర్చిదిద్ది అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు, కెవిఎన్ రవి, అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, శివప్రసాద్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు సంతోషి, రత్నాకర్ రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వినయ్ కుమార్, ఏఎంఓహెచ్ డాక్టర్ రాజేష్, డి.ఇ.లు, తదితరులు పాల్గొన్నారు.

### ఏయూ తెలుగు విభాగంలో మాలతీ చందూర్ పై జాతీయ సదస్సు

కావాలన్నారు. విశ్వవిద్యాలయ వనరులు వినియోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. సమస్యలు ఎప్పుడూ మనలను వెన్నాడుతూనే ఉంటాయని వాటిని అధిగమించటానికి ప్రయత్నించాలన్నారు మాలతీ చందూర్ సమాజ ఒడుదుడుకులెన్నో చూసి నాటి స్త్రీ లోకానికి వెన్నుదన్నుగా నిలిచి స్త్రీ ఔన్నత్యాన్ని తన రచనల్లో తెలియజేసారని ఈ రోజు ఆమె మీద ఒక సదస్సు జరుపుకుంటున్నామంటే ఆమె గొప్పదనం రచనా వైదుష్యాన్ని అర్థం చేసుకోవాలన్నారు.

విశిష్ట అతిధి ఆర్ట్స్ & కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు మాట్లాడుతూ తరాలు మారినా తరగని ఆస్తిగా సాహిత్యాన్ని అందించారని ఆ స్ఫూర్తి తో తెలుగు విద్యార్థులు రచనా రంగం వైపు ప్రయాణించి మంచి రచనలతో సమాజానికి ఉపయోగపడాలన్నారు.

మద్రాస్ విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యకులు ఆచార్య విస్తాలి శంకరరావు కీలకోపన్యాసం చేస్తూ ఆధునిక మహిళ చరిత్ర సృష్టిస్తుంది అన్న గురజాడ మాటకు నిలువెత్తు నిదర్శనం మాలతీ చందూర్ జీవితమే ఒక ఉదాహరణ అన్నారు చిన్నప్పుడే చదువుకు దూరమయ్యి వివాహం అయిన తర్వాత భర్త సాంగత్యంతో లోకాన్ని చదివి సాహిత్యం వైపు ప్రయాణం చేసిందని, స్త్రీ సమస్యల పట్ల అవగాహనతో ప్రతి నవలలో స్త్రీ నే కథానాయికగా చేసి సమస్యతో పాటు పరిష్కారమార్గాన్ని తెలియజేసి స్త్రీ ఔన్నత్యాన్ని లోకానికి విశదం చేసిన మహోన్నత వ్యక్తి మాలతీ చందూర్ అన్నారు స్త్రీ కుటుంబ బానిస కాదని ఆమె సమాజ పురోభివృద్ధిలో కీలకభూమిక అని అది తెలుసుకున్న నాడు ప్రతి మహిళ ఉన్నతంగా ఎదగటానికి అవకాశం ఉంటుందని ఆమె ప్రతి రచన లోను వెల్లడించినట్లు తెలియజేసారు. స్త్రీకి భూమికి ఉన్నంత ఓర్పు ఉంటుందని అంతమాత్రం చేత ఆమెను తక్కువగా అంచనా వేయకూడదని ఆమె చీకటిని చీల్చుకొని వచ్చే సూర్యుని వెలుగులా సమాజాభివృద్ధికి పాటుపడుతూ ప్రకాశిస్తుందని మాలతీ చందూర్ ఏనాడో తెలిపారని. దీనిని అందరూ గ్రహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య జి యోహాన్ బాబు, సదస్సు సమన్వయ కర్త డా బూసి వెంకటస్వామి,డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ,డా కట్టిపోగు రత్నశేఖర్, డా పెండ్యాల లావణ్య, డా ఆతుకూరి వెంకటేశ్వర్లు, నవ సాహితీ ఇంటర్నేషనల్ చెన్నై వ్యవస్థాపక అధ్యక్షులు సూర్యప్రకాష్, సమైక్యభారతి జాతీయ సమన్వయకర్త శ్రీ పీకన్నయ్య,డా దామెర వెంకట సూర్యారావు, డా యం సుబ్బారావు, కొప్పిశెట్టి కొసరాజు గొంతు బాబ్జి, వేపాడ మమతి, తానం రమారాణి, జి లావణ్య పై సంతోషి, పరిశోధక విద్యార్థులు స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యతలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని, తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రెవెన్యూ అంశాలతో బాటు భూముల క్రమబద్ధీకరణ, నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు, మౌలిక వసతుల కల్పన తదితర విషయాల్లో పురోగతి సాధించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి అంశాలపై ప్రధానంగా దృష్టిసారిస్తానని పేర్కొన్నారు.

### ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో టిడ్కో ద్వారా భారీ గా గృహాల పంపిణి

మునిసిపల్ శాఖా మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ వై వి సుబ్బా రెడ్డి స్థానిక శాసన సభ్యులు,జిల్లా మంత్రి వర్యులు, గుడివాడ అమర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు,పార్లమెంట్ సభ్యులు ఇతర ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా సామూహిక గృహ ప్రవేశాల జరిపించాలనే దిశగా జరుగుతున్న ప్రారంభోత్సవం ఏర్పాట్లను లబ్దిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటుగా ఇంటి తాళాల అందజేత, సభా స్థలి ఏర్పాట్లు, సమావేశానికి వచ్చే లబ్దిదారులకు అందించవలసిన త్రాగు నీరు, ఆహారము మొదలగు వాటిపై నిశితంగా పరిశీలిస్తూ వాటిపై ఇంజనీరింగ్ అధికారులు, మునిసిపల్ అధికారులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారినీ సమన్వయ పరుస్తూ జరుగుతున్నటువంటి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చెయ్యడం జరిగింది. తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ డి. నరసింహమూర్తి ,ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ డి. సుధాకర్ , డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్స్ సహచర సిబ్బంది, కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారి సిబ్బంది పాల్గొన్నారు.

### ఏపీలో పోలీసు వ్యవస్థ పతనం

గూండారాజ్యం మాత్రమే నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్టూరులో మారణాయుధాలతో మైనింగ్ తనిఖీలు, క్రోసూరులో రౌడీ మూకల విధ్వంసానికి పోలీసుల సహకారం గాడితప్పిన పాలనకు నిదర్శనమని అన్నారు. మార్టూరులో మారణాయుధాలతో గ్రానైట్ పరిశ్రమల్లో తనిఖీల పేరిట చేసిన అరాచకం వ్యవస్థల విధ్వంసం కాదా? అని దుయ్యబట్టారు. మైనింగ్ శాఖలో ఒక ఏడీ స్థాయి అధికారి రౌడీలతో తనిఖీలకు వచ్చిన ఘటన రాష్ట్రంలో గూండారాజ్‌కు ఉదాహరణగా నిలుస్తోందని మండిపడ్డారు.

క్రోసూరులో ఎమ్మెల్యే కుమారుడు వందల మందితో ప్రజల ఆస్తులపై దాడికి దిగితే చర్యలు తీసుకోకపోగా, పోలీసులు సహకరించారని చంద్రబాబు విమర్శించారు. రాష్ట్ర పోలీసు శాఖ గౌరవాన్ని దిగజార్చిన ఘటనలపై స్పందించని డీజీపీ ఎందుకని ప్రశ్నించారు. ఒకప్పుడు దేశం కీర్తించిన రాష్ట్ర పోలీసు శాఖ కళ్ల ముందే పతనం అవుతుంటే కట్టడి చేయలేని డీజీపీ తక్షణమే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలని అన్నారు. కింది స్థాయి అధికారులు తప్పు చేస్తే సరిదిద్దాల్సిన జిల్లా ఎస్పీలు అరాచకాలకు కొమ్ముకాస్తున్నారని దుయ్యబట్టారు. చట్టాన్ని అమలు చేయలేని ఆయా జిల్లాల ఎస్పీలు ఖాకీ యూనిఫాం తీసేసి వైసీపీ జెండానే యూనిఫాంగా కుట్టించుకోవాలన్నారు. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటున్న అధికారులు చట్టానికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. తప్పు చేసిన అధికారులను న్యాయస్థానాలు తప్పక శిక్షిస్తాయని చంద్రబాబు పేర్కొన్నారు.

# విశాఖ సమాచారమ్

గురువారం 01-02-2024


## తినడం ఒక కళ...

భోజనం చేస్తున్నప్పుడు పెళ్ళిళ్లల్లో తిండి తినే వారిని గమనిస్తే ఓయమ్మో అది తిండేనా అనిపిస్తుంది...ప్రెస్టేజ్ పెళ్ళిళ్ళలో అరవై ఐటమ్స్ పెడితే ఈ టేబుల్ దగ్గర ఏముందో నని ఆబగా దొరికిందల్లా ప్లేట్ లో పెట్టుకొని దొంగచూపులు చూస్తూ నోటి నిండా కుక్కుకుని అవస్థ పడే ఘటోత్కచులని చూసాను...నలభీమ పాకం జుర్రే భోజన ప్రియులు...తరువాత ఏమి తినాలో తెలియక అన్నీ చూస్తూ లొట్టలు వేసుకుంటుంటారు... పురాణాల్లో నలుడు, భీముడు వంట రాయుళ్ళు ఉండేవారు...వాళ్ళు వండితే వంటి ఇంటి నుండి వచ్చే వాసన తో ఎప్పుడు కళ్ళ ముందు భోజనం కనబడుతుందా అని ఆకలి మీద ఉన్న వారు ఆశగా ఎదిరిచూసే వారట!! నలభీమ పాకం సేవించి భోజనం దగ్గర నిద్ర పోయే వాళ్ళను విస్తర్లు ఎత్తే వారు వచ్చి లేవండి అనే వరకు వాళ్ళు లేచే వారు కాదట!! చాలాసార్లు ఆలోచించా... ఇప్పుడు ఆ కాలంలో చాలా మంది మగవాళ్ళే వంటవాళ్ళలా ఎందుకుంటారా? అప్పుడు అనుకున్నాను. బలం ఎక్కువ ఉండడం వల్లనేమో, లేదా ఎక్కువసేపు అలసటలేకుండా పనిచెయ్యగలరుకదా అని...మగవాళ్ళే అన్ని రకాల వంటలు చేయగలరని ఇప్పుడనిపిస్తుంది..మగవాళ్ళు చేసే పెళ్లి వంటలు కూడా ఆడాళ్ళు మెచ్చుకుంటారు.. మీరు గమనిస్తే వంట మాస్టర్స్ గాలిలో పూరీలు విసరడం, రుమాలి రోటి చేసేపద్ధతి, కూరగాయలు తరిగే పద్ధతి, అన్నీ కళాత్మకంగా ఉంటాయి. విచిత్రం ఏమిటంటే ఈ మధ్య సాఫ్ట్ వేర్ కుర్రాళ్ళు కూడా ఇంటి వంట భేషుగ్గా చేస్తున్నారు...ఎవరైనా చుట్టాలు వస్తే చటుక్కున సోఫాలో కూర్చున్నట్టు నటిస్తారు ... భార్య ఏమో వంటింట్లో ఏదో పెద్ద పని చేసినట్టు బిల్డప్ ఇచ్చుకుంటూ వస్తుంది...వచ్చిన చుట్టాలు ఏమిటీ రొప్పుతున్నావు...ఏమి పనిచేసావు అని ఆ కుర్రాణ్ణి అడిగితే...ఎక్సర్ సైజ్ చేస్తున్నాను అంటాడు...వచ్చిన ఫ్రెండ్ వీడి కొలీగ్ అయితే నేను ఎంత మంచి కూరలు చేసినా బాగా లేదంటుందిరా మా ఆవిడ రేపు మా దగ్గరి బంధువుల పెళ్లి అక్కడ చూడాలి మా ఆవిడను వారం రోజుల తిండి అక్కడే తింటుంది అని జోక్ చేసుకొని ఒకడి గోడు ఒకడు చెప్పుకుంటారు! నిజానికి తినడం ఒక కళ...మీ దగ్గరి బంధువుల పెళ్లికి వెళ్ళినప్పుడు...ఒక సారి డైనింగ్ హాల్ మొత్తం తిరిగి ఏమి ఆహార పదార్థాలు ఉన్నాయో చూడండి...క్యాట్రరింగ్ వాళ్ళు ఈ మధ్యవెరైటిస్ అని చేస్తున్నారు...అందులో పనస పచ్చడి...భలే టేస్ట్ గా ఉంటుంది...లైన్ లో నిలబడగానే ఆబగా ముందే ప్లేట్ నిండా ఆహార పదార్థాలు నింపవద్దు...ప్లేట్ ఇచ్చేదగ్గర క్యారెట్, బీట్రూట్, ఖీరా, ఉల్లి పాయలు, ఉడికించిన పల్లి, పెసర్లు...ఇతర పప్పు దినుసులు ఉంటాయి...ఒక్కటంటే ఒక్క స్పూన్ లో రెండు పప్పుదినుసులు, కాస్త ఒక్కో ముక్క కూరగాయలు వేసుకోండి అవి రోజు తినేవే! ఆ తరువాత రోటీ లో మూడు రకాలు ఉంటాయి... పూరీ అసలు ముట్టవద్దు...అది ఆయిల్ ఫుడ్!! ఒక్కో రోటీ వేసుకోండి...ఇక కర్రీస్ లో నాలుగు రకాలు...కాకుండా ఫ్రై కర్రీస్ ఉంటాయి...మూడు రొటీలకు సరిపడ ఒక్కో కర్రీ చిన్న చెంచా తో వేసుకొని ఆ రోటీలు తినే వరకు ప్లేట్ నింపకండి....హాయిగా ఆ రొటీల పని పట్టించి అప్పుడు... పుదీనారైస్, టమాటా రైస్, గోంగూర రైస్, మిక్స్ వెజిటేబుల్ రైస్, వెజ్ బిర్యానీ, ఫాలక్ రైస్ ఉంటాయి...ఒక్కో చెంచా తో నీట్ గా ఒక్కో బుక్క వేసుకోండి... పక్కనే అరడజను పొల్లు ఉంటాయి...అందులోఫ్రిఫరెన్స్ మెంతి పొడి కి ఇవ్వండి...ఆ పోళ్ళ తో కూడా ప్లేట్ నింపకండి...స్మూత్ గా ఎవరు చూసిన కూడా ప్లేట్ పట్టుకొని దర్జాగా అటు ఇటు తిరుగుతూ మాట్లాడుతూ తినొచ్చు...ఎందుకంటే మీ ప్లేట్ లో మిత ఆహారం ఉందని మీకు కాన్ఫిడెన్స్ ఉంటే ఎవరూ చూస్తే మీకేం!! ఇక నోరూరించే చట్నీలు బోలెడు ఉంటాయి...అందులో చింతకాయ తొక్కు, నెయ్యి వేసుకొని మాత్రమే తినండి. అది లేకుంటే ఎర్ర కారం తొక్కు నెయ్యి భలేగా ఉంటుంది...వైట్ రైస్ లోనే అది బాగుంటుంది...ఒక్క బిగ్ చెంచా మాత్రమే రైస్ ఉండాలి. అన్ని ఒకే సారీ కాదు సుమా! ఒక్కో ఒక్కో ఐటెం మాత్రమే ప్లేట్ లో కనబడాలి...తరువాత పెరుగు పచ్చళ్ళు...రెండు వెరైటీ లు ఉంటాయి వాటి జోలికి పోకండి...వైట్ రైస్ లో గడ్డ పెరుగు ఒక చంచా వేసుకొని తినండి చాలు....పెరుగన్నం లో మామిడి కాయ ముక్క ఉంటుంది ఆ రుచే వేరు!! ఇక ఈ సెక్షన్ అయ్యాకా స్వీట్ సెక్షన్ లోకి వెళ్లి షుగర్ ఉన్న వాళ్ళ స్వీట్ వేరే ఉంటుంది కాని షుగర్ లెస్ స్వీట్ తినండి. షుగర్ లేని వాళ్ళు ఒకేసారి ఆరు వెరైటీ లు వేసుకుంటే నిజంగానే షుగర్ వస్తుంది! కాబట్టి చిన్న ముక్క టెస్ట్ చూస్తూ తినండి.. ఒకేసారి జిలేబీ, మైసూర్ పాక్ నోట్లో వేసుకోకండి!! టెస్ట్ తెలియదు!!! ఒక్కొక్కటీ ఆస్వాదిస్తూ తినండి!! ఎవరూ ఏమీ అనుకోరు!! ఇవయ్యాకా ఫ్రూట్ సెక్షన్ ఉంటుంది...అక్కడ అంజురా ప్రిఫర్ చేయండి. లేదా దానిమ్మ గింజలు నాలుగు తినండి!! ద్రాక్ష, పైనఫిల్ ఎప్పుడు తినేవే!! కొత్త కొత్త పళ్ళ వైపు దృష్టి పోనివ్వండి. నాలుగు ముక్కలు తినండి చాలు..ఎందుకంటే పక్కనే ఐస్ క్రీం సెక్షన్ ఉంటుంది...చాక్లెట్, వనిల్లా,మింట్ చాక్లెట్ చిప్, వెన్నతో కూడిన పెకాన్, స్ట్రాబెర్రీ,మామిడి,వెన్న-స్కాచ్ మూస్ ట్రాక్స్,నియాపొలిటన్ వంటివి ఉంటాయి... ఆబ గా తింటే నోరు మూసుకు పోతుంది...!! ఐస్ క్రీం కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్ల యొక్క సుసంపన్నమైన భాగం. కాబట్టి ఇది శరీర శక్తి స్థాయిని పెంచుతుంది. అయితే అతిగా తినకండి...ఇక ఈ సెక్షన్ అయ్యాకా పాన్ సెక్షన్ ఉంటుంది. .స్వీట్ పాన్, జర్దా పాన్ఉంటాయి...అక్కడ పాన్ ఇచ్చేవాణ్ణి అడగండి. ..పొరపాటున పాక్ చేసిన పాన్ తింటే అందులో జర్ధా ఉంటే. మీరు తిన్న తిండి అంతా వ్యాక్ అవుతుంది జాగ్రత్త!! పెళ్లికి వెళ్ళగానే ముందు ఇచ్చే వెల్కమ్ డ్రింక్ ఎక్కువ తాగితే క్రింద చెప్పిన ఇన్ని ఐటమ్స్ తినలేరు!! సర్వ్ చేసే అమ్మాయిలు, ప్లేట్ తీసుకొని చెత్తబుట్టలో వేసే స్వీపర్ అమ్మాయిలు మీ ప్లేటు చూసి మెచ్చుకుంటే మీరే పెళ్లి భోజనము చేసే వారికి అదర్శం అవుతారు!


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నం. eT-TM-WAT-01-2024, తేది : 22.01.2024

పని పేరు : వాల్తేరు డివిజన్‌లో ట్రాక్ యొక్క సమర్థ నిర్వహణ కొరకు పనిచేస్తున్న RM-900 సిరీస్ BCM మిషీన్‌ల కొరకు వివిధ మందం మరియు పరిమాణం మరియు ఇతర మెటీరియల్ యొక్క వేర్ రెసిస్టెన్స్ కాంటాక్ట్ ప్లేట్లు స్క్రీన్ ఫ్లోర్‌ల తయారీ మరియు సరఫరా.

ప్రకటిత విలువ రూ. 41,79,551.74, బయానా రూ : 83,600.00, పని పూర్తి చేయు కాలం : 03 (మూడు) నెలలు.

టెండర్ ముగింపు తేది మరియు సమయం : తేది 13.02.2024న 1500 గంటలకు

సంస్థ లెటర్ హెడ్‌పై దాఖలు చేయబడినప్పటికీ, సకాలంలో అందినప్పటికీ కూడా సదరు ఇ-టెండర్లపై తపాలా/కొరియర్/ఫ్యాక్స్ లేదా స్వయంగా ఎటువంటి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు చెల్లనివిగా పరిగణించబడును మరియు ఎటువంటి పరిశీలన లేకుండా తిరస్కరించబడును. పై ఇ-టెండరు యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లు కలుపుకుని పూర్తి సమాచారం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లో లభిస్తుంది.

గమనిక: కాగోరు టెండరుదారులు ఈ టెండరు కొరకు జారీ చేయబడినట్టి ఏవేని సవరణలు/మార్పులు గమనించుటకు టెండరు ముగింపు తేదీనకు ముందు 10 (పది) రోజులు వెబ్‌సైట్‌ను తిరిగి దర్శించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (Engg.)/ వాల్తేరు

PR-1037/O/23-24


## నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చూపకుండా శంఖుస్థాపన చేయవద్దు.. సీఐటీయూ



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో ప్రభుత్వం వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ కొరకు సేకరించిన భూములలో పరిశ్రమలు నెలకొల్పడానికి అని చెప్పి ఫిబ్రవరి రెండో వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి అమరావతి నుండి వర్చ్యువల్ గా శంఖుస్థాపన చేస్తారని, దానికి సంబంధించిన శిలాఫలకం ఏర్పాట్లు చందనాడ రెవెన్యూ పరిధిలోని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు దీనిని నిరశిస్తూ ఈరోజు సిపిఎం పార్టీ అధ్వర్యంలో నక్కపల్లి తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి అనంతరం తహాశీల్దార్ అంబేద్కర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండలం కార్యదర్శి ఎం.రాజేష్ మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు,ఈ భూములపై అధారపడి జీవిస్తున్న కూలీలు,వృత్తిదారులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ ఇవ్వాలని, చెట్లకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు కాకినాడ సెజ్ లో నెలకొల్పడానికి చూస్తే అక్కడ ప్రజలు తిరస్కరించిన బల్క్ డ్రగ్స్ యూనిట్లు ను ఇక్కడ ఏర్పాటు చేయడం సమంజసం కాదని, వెంటనే ఆ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు ఈకార్యక్రమం లో సిపిఎం నాయకులు ఎం.మహేష్, ఎం.శ్రీరాములు, ఎం.బాపూజీ, ఎం.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలవండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆకాంక్షించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి ఆడుదాం - ఆంధ్ర ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ, గత నెల రోజులుగా గ్రామ స్థాయి నుండి, మండల, నియోజకవర్గ స్థాయి వరకు పోటీలు ఘనంగా జరిగాయని, అందరూ ఎంతో కష్టపడి పని చేసారని పేర్కొన్నారు. గెలుపు, ఓటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహ పడకుండా మరింత ఉత్సాహంతో చైతన్యవంతులు కావాలని సూచించారు. జిల్లా స్థాయిలో గెలుపొందినవారు మరింత కృషి చేసి రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించాలని కలెక్టర్ కోరారు.

స్థానిక పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతు, ఆడుదాం-ఆంధ్ర అందరి ఆట అని, ఇందులో ప్రజలందరూ భాగస్వామ్యం కావటం సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎం‌తో ప్రతిష్టాత్మకంగా దేశంలోనే మొదటి సారిగా ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టడం గర్వకారణమని అన్నారు. పాటి క్రీడాకారుడు తనలో దాగి ఉన్న క్రీడాస్ఫూర్తిని బయటకు తీసి సత్తా నిరూపించుకోవాలని ఎంఎల్ఎ సూచించారు. ఆతల వల్ల మానసిక ఉల్లాసం పెంపొందడమే కాకుండా ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు.

ముందుగా జ్యోతి ప్రకాశనం గావించిన కలెక్టర్, ఎంఎల్ఎ లు అనంతరం జిల్లా స్థాయి క్రీడలను ప్రారంభించి క్రీడాకారులతో పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ శాంతలక్ష్మి, జిల్లా క్రాడా అధికారి జగన్మోహన రావు, ఎంపిడిఓ నవీన్, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వర రాజు, పిపి రత్నకుమారి, వైస్ ఎంపిపి కనకాలమ్మ, సర్పంచులు ఎస్ రాంబాబు, వి. రాంబాబు, జి.నీలకంటం, ఎఎంసి చైర్మన్ సూరిబాబు, ఎంపిటిసిలు ఎల్ రామకృష్ణ పాత్రుడు, సన్యాసిరావు, ఆహార సలహా మండలి చైర్మన్ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి-ఎస్సై రామకృష్ణ



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పిల్లల రవాణా భద్రతపై శ్రద్ధ పెట్టాలని ట్రాఫిక్ ఎస్ ఐ ఈశ్వరరావు సూచించారు.జాతీయ రోడ్డు భద్రతపై అవగాహనలో భాగంగా బుధవారం యలమంచిలి పట్టణంలో గల స్థానిక భాష్యం ప్రైవేటు పాఠశాలలో పిల్లల రవాణా భద్రతకై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆటో డ్రైవర్లకు,బస్సు డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఇతర గ్రామాల నుంచి పిల్లలను తీసుకొని వచ్చే వాహనాల కండిషన్ ను ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని ఆదేశించారు. ఆటోలలో పరిమితిని మించి విద్యార్థులను కూర్చోబెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహన డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని యాజమమాన్యాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ ,ట్రాఫిక్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపు మాదే-జనసేన



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): అచ్యుతాపురం మండలం జనసేన పార్టీ ముఖ్య నాయకులు, మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు అందరితో కలిసి జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ అధ్యక్షతన బుధవారం నాడు హరిపురంలో గల పార్టీ ప్రధాన కార్యాలయంలో మండల పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ మరో రెండు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని మండలంలోని ముఖ్య నాయకులు, మండల కమిటీ సభ్యులు,గ్రామ కమిటీ సభ్యులు ఎన్నికలకు పూర్తిగా సంసిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు.ఈ రెండు నెలలు పూర్తిగా నాయకులందరూ గ్రామాల్లోని ఉండాలన్నారు. అధికార పార్టీ వ్యవహరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, జగన్ రెడ్డి సిద్ధం అంటున్నారు తప్ప అసలు దేనికి సిద్ధము తెలియజేయడం లేదని ఎద్దేవా చేశారు. ఓడిపోవడానికి సిద్ధమా లేకుంటే జైలుకు వెళ్లడానికి సిద్ధమా అనేది తెలియజేయాలన్నారు నవరత్నాలు ద్వారా పథకాలు ఇచ్చామని మాత్రమే చెప్పుకుంటున్నారు తప్ప మరి అభివృద్ధి పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు.రానున్న ఎన్నికల్లో మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని ఒకపక్క అభివృద్ధి చేసుకోవడంతో పాటుగా ప్రజలందరకు సంక్షేమ పథకాలు కూడా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, అచ్చుతాపురం మండల పార్టీ అధ్యక్షులు బైలపూడి శ్రీ రామదాసు, ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శులు మోటూరు శ్రీ వేణి, రేఖ అప్పలరాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొక్కిర గడ్డ పవన్ విజయ్, పప్పల రమణ, మెరుగు ప్రవీణ్ కుమార్, చొడపల్లి అప్పారావు, చోడపల్లి నాయుడు, ఇతర నాయకులు మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మశక... మశక... చీకటిలో....



● పట్టణంలో నరకం చూపిస్తున్న దోమలు ● సాయంత్రం వేళల్లో వీర విజృంభణ ● గతం కన్నా ప్రస్తుతం విచ్చలవిడిగా పెరిగిన దోమలు ● అనుకూల వాతావరణంతో పెరిగిపోయిన దోమలు ● పెరుగుతున్న అనారోగ్య సమస్యలు



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మశకమన్నాక కుట్టక తప్పదు.. కుట్టాక దద్దుర్లూ రాకా తప్పదు.. అనివార్యమగు ఈ విషయము గురించి శోకింప తగదు..

జనన మరణాల గురించి భగవద్గీతలో చెప్పిన శ్లోకాన్ని ప్రస్తుతమున్న పరిస్థితులకు తగ్గట్లు మార్చేసుకుని.. పట్టణ ప్రజలు ఇలా సర్దుకుపోతున్నారు.. దోమ(మశకం).. బతికేది కేవలం 20 నుంచి 30 రోజులే.. చప్పట్లు కొడితే చచ్చిపోయే ఈ చిన్నప్రాణి ఇప్పుడు పట్టణవాసులతో కబడ్డీ ఆడేస్తోంది.. పిసినారి చేత కూడా డబ్బులు ఖర్చు పెట్టిస్తోంది.. దోమల నియంత్రణ కోసం ఏడాదికి అధికంగానే ఖర్చు భరించాల్సి వస్తుంది. ఇలా పట్టణంలో ఒక్కో కుటుంబం దోమల బెడద నుంచి తప్పించుకునేందుకు ప్రతి నెలా రూ.100 నుంచి

300 వరకు ఖర్చు చేస్తున్నారు అంటే ప్రతి కుటుంబానికి ఏటా కనీసం రూ.2 వేల నుంచి రూ.3,600 ఖర్చు చేస్తున్నా ఫలితం లేకుండా పోతోంది.

అయితే దోమల టార్చర్ రోజు రోజుకి పెరిగిపోతుంది. చలికాలం, వానాకాలం, ఎండాకాలం అన్న తేడా కూడా లేకుండా పోయింది ముఖ్యంగా సాయంత్రం నుంచి అయితే.. వీర విజృంభణే.. గుంపులుగా వచ్చేస్తున్నాయి.. అలాగనీ పగటి పూట కనికరం చూపడం లేదు. గతంలో సీజనల్‌గా మాత్రమే కనిపించే దోమలు.. ఇప్పుడు సీజన్‌తో సంబంధం లేకుండా వచ్చేస్తున్నాయి. ఎన్నడూ లేని విధంగా గడిచిన సంవత్సరం మొత్తం దోమలకు అనువుగా మారింది. అనుకూల వాతావరణ పరిస్థితుల కారణంగా దోమలు విజృంభిస్తున్నాయి.ప్రస్తుతం చలికాలం కావడంతో తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా శరవేగంగా వృద్ధి చెందుతున్న దోమలు.. ప్రజలను ముప్పతిప్పలు పెడుతున్నాయి.డెంగ్యూ కారక దోమలు పగటి పూటా ఇళ్లల్లోనే మకాం వేసి రాత్రులు స్వైరవిహారం చేస్తుండడంతో జనాలు రోగాలు బారిన పడుతున్నారు. దీనికి తోడు మురుగు కాల్వల్లో నీరు నిలుస్తూ ఉండటంతో చిన్న చిన్న పురుగుల మాదిరిగా తయారయి ఇళ్లలోకి వస్తున్నాయి.

**అన్ని మార్గాల్లోనూ..**

దోమలను శాశ్వతంగా వదిలించుకోవడం అంత సులభం కాకపోవడంతో తాత్కలిక ఉపశమనానికి పెట్టే ఖర్చు వార్షికంగా తెలియకుండానే వేలల్లో చేరిపోతోంది. అటు దోమలు సైతం ప్రజలు చేస్తున్న నివారణ చర్యలను ధీటుగానే ఎదుర్కొంటున్నాయి. దోమల నివారణకు మున్సిపాలిటీలో చేసే ఫాగింగ్ ఓ పథకం ప్రకారం లేకపోవడంతో(అసలు ఎప్పుడో చేస్తుంటారు) వాటి విజృంభణ మరింత పెరిగింది. ఇందుకు ప్రజలు దోమలు కాయిల్స్ ప్రయోగించడం, అవి పనిచేయకపోవడంతో లిక్విడ్, మస్కిటో బ్యాట్స్ వాడకం పెంచారు.

**20 నుంచి 30 రోజులు..**

దోమల జీవితకాలం చాలా తక్కువే. ఓ దోమ 20 రోజుల నుంచి నెల రోజుల వరకే బతుకుతుంది. కానీ ఒకే సమయంలో వేల సంఖ్యలో గుడ్లు పెడుతుంది. వాటి నుంచి పిల్ల దోమలు బయటకు రావడానికి 7 రోజులు పడుతుంది. ఆ లోపు యాంటీ లార్వా ఆపరేషన్ చేస్తేనే.. దోమల ఉత్పత్తిని నివారించగలం. కానీ సరైన సమయానికి మందులు చల్లకపోవడం వల్ల దోమలు వీరవిహారం చేస్తున్నాయి.మున్సిపాలిటీ తీసుకుంటున్న దోమల నియంత్రణ చర్యలు పెద్దగా ఫలితం చూపించడం లేదు. యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్ వంటివి విఫలం అవుతున్నాయి.

**అక్కడా..ఇక్కడా అని లేదు..**

మున్సిపాలిటీ పరిధిలోని శివారు ప్రాంతాల నుంచి పట్టణం మొత్తమన్ని చోట్లా దోమలు విజృంభిస్తున్నాయి. ఎర్రవరం, ఏ ఎస్ ఆర్ కాలనీ, మిలటరీ కాలనీ,కొత్తపేట, గాంధీనగర్ మరికొన్ని వీధుల్లో పరిస్థితి మరీ తీవ్రంగా ఉంది. దోమ పోటుతో ప్రజలు నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారు. ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రతీ ఒక్కరు పరిశుభ్రత పాటిస్తేనే దోమల నివారణ సాధ్యమవుతుందని మున్సిపల్ అధికారులు చెప్తున్నారు. కాలువ గుంతలు, నీటి సంపులు ఇంటి పరిసరాల్లోని టైర్లు, పూల కుండీలు, పాత బకెట్లలో ఉండే నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని, నీరు నిలవకుండా చర్యలు చేపడితే దోమల నివారణ సగం పూర్తయినట్లే అని వైద్యులు సూచిస్తున్నారు.

దోమల నివారణకు మున్సిపాలిటీలో ఓ కుటుంబ నెల ఖర్చు రూ.100-300.

దోమల నివారణకు ఓ కుటుంబ ఏడాది ఖర్చు రూ.2000-3600.

## మృతుని బంధువులకు ఆర్థిక సహాయం అందజేసిన ఎంవివి సత్యనారాయణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్థానిక జీవీఎంసీ 19 వ వార్డు, వాసవాణిపాలెం లో ఇటీవల అనారోగ్యం కారణంగా వీ అప్పన్న (50) మృతి చెందారు. ఈ మేరకు మంగళవారం మృతుని భార్య దాసమ్మకు విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎం.వి.వి సత్యనారాయణ వెళ్లి రూ 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు.కార్యక్రమములో 19 వ వార్డు వైసిపి ఇన్చార్జ్ సూరాడ వెంకట లక్ష్మి దాస్, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర, నగర సిసిఎల్ అధ్యక్షుడు బోణి శివరామకృష్ణ బోండా శ్రీనివాసరావు, చొక్కార శేఖర రావు, వాడమోదుల గణేష్, బెహ్రా వసంత, గ్రామా పెద్దలు కన్వీనర్లు మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మ గాంధీజీ సేవలు చిరస్మరణీయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతిపిత మహాత్మాగాంధీ పాటించిన సత్యం, ధర్మం, అహింసా మార్గాన్ని మనమంతా అనుసరించాలని పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు లాసన్స్ బే కాలనీ, విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గ వైసిపి క్యాంపు కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీవర్థంతి సందర్భంగా గౌరవనీయులు పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ జాతిపిత మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ నేడు మన దేశ ప్రజలంతా ఎంతో ప్రశాంతంగా శాంతియుతంగా జీవించగలుగుతున్నామంటే దానికి కారణం మహాత్మాగాంధీజీ అని, దేశానికి చేసిన సేవలే కారణం అన్నారు. గాంధీజీ అందించిన సేవలు, ఆయన అనుసరించిన సిద్ధాంతాలు, అహింసా మార్గం కేవలం మన దేశానికే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు అనుసరించే విధంగా ఉన్నాయంటే అతిశయోక్తి కాదన్నారు. ఆనాడు సత్యాగ్రహం ద్వారా పోరాటం చేపట్టి మన దేశ ప్రజలను బానిసలుగా చేసుకున్న బ్రిటీస్ వారిని దేశం నుంచి



వెల్లగొట్టారన్నారు. అటువంటి మహాత్ముని జీవిత చరిత్ర నేడు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో పాఠ్యాంశాలుగా చేర్చారంటే ఆయన గొప్పతనం ఏంటనేది అర్థం చేసుకోవచ్చన్నారు. అలాగే ఎంతో అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశంలో టెక్సాస్‌లో గాంధీజి విగ్రహం ఏర్పాటుతోపాటు ఆయన పేరుతో ఒక పార్కును ఏర్పాటుచేసి అత్యున్నత గౌరవం ఇచ్చి గాంధీ విశిష్టతను గొప్పతన్నాన్ని చాటిచెప్పారని గుర్తు చేశారు. భాతరదేశంలో గల ప్రజలందరినీ కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఐక్యపరచి అనేక మార్గాల ద్వారా పోరాటాలు చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని వెల్లడించారు. ఆయన చేపట్టిన శాంతియుత పోరాటం నేడు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిదన్నారు. అలాగే ఉప్పు సత్యాగ్రం పేరుతో మొట్టమొదటిసారిగా 24రోజులపాటు 388 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టి దీనిలో భారతీయులంతా పాల్గొనేలా పోరాటంచేసి ఉప్పుపై ట్యాక్సు లేకుండా చేసిన ఘనత మహాత్మాగాంధీకే దక్కుతుందన్నారు. ఇలా అనేక ఉద్యమాలు, పోరాటాలుచేసి మన దేశానికి తీసుకువచ్చిన స్వాతంత్ర్యం కాపాడుకోవాలంటే మనమంతా ఎల్లప్పుడూ ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఎంత్కైనా ఉందని తెలిపారు.అప్పుడే మహాత్మునికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని గౌరవనీయులు ఎం వి వి గారు తెలిపారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి,అప్పారావు,తూర్పు నియోజకవర్గం వివిధ వార్డుల కార్పొరేటర్లు, గేదల లావణ్య నాగరాజు, అక్కరమాని రోహిణి రామన్,వార్డు వైసిపి ఇన్చార్జిలు పీతల గోవింద్, మధుపాడ రవి కుమార్,సూరాడ వెంకట లక్ష్మి దాస్,వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# దక్షిణ ఎమ్మెల్యేకి చెప్పినా రోడ్డు పైనే మురుగు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పూర్ణ మార్కెట్ దగ్గర ఉన్న ఆయిల్ మిల్లు సందులో సిటు నాయకులు ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.

ఈ ప్రాంతంలో ద్రోణం రాజు కాలనీ అలాగే పెద్దపెద్ద హోల్సేల్ వ్యాపారం ఇక్కడ జరుగుతుంది రోడ్లు గాని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గాని అస్తవ్యస్తంగా ఉంది అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుంచి మానవ విసర్జాలు బయటికి వస్తున్నాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుంచి రోడ్లపైన చల్లా చదురుగాపడడంతో వాహనాల తాకిడితో అది పూర్తిగా రోడ్డంతా అధ్వానంగా తయారవడం తద్వారా విపరీతమైన వ్యాధులు ప్రబలడం జరుగుతూ ఉంది ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ గారు స్వయంగా పరిశీలించి ఆరు మాసాలు అయినప్పటికీ అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదు అంతేకాకుండా సిటు నాయకత్వంలో శానిటర్ ఇన్స్పెక్టర్‌కి వివరిస్తే హేళనగా మాట్లాడటం నిర్లక్ష్య సమాధానమివ్వడం గాని ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు పై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ పరిష్కారం జరగలేదు సాదర శానిటరీ ఇన్స్పెక్టర్ పైన ఎటువంటి చర్య తీసుకోలేదు ఇదే కంటిన్యూ అయితే ఇంకా ప్రజలకు వ్యాధులు ప్రబలించే ప్రమాదం ఇంకా ఎక్కువ అవుతుందని స్థానిక మహిళా నాయకులు బి.లక్ష్మి, కే.లక్ష్మి ఇలా చాలామంది నాయకులు ప్రజలు పాల్గొని తన నిరసన వ్యక్తం చేశారు.

మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే చంద్రశేఖర మాట్లాడుతూ ఈ అపరిశుద్ధ వాతావరణం వల్లనే విపరీతంగా వ్యాధులు ప్రబలుతున్నాయని వ్యాధుల కోసమే సంపాదించిన ఆదాయం అంతా ఖర్చయిపోతుందని అలాగే పిల్లలు కూడా అనారోగ్యం పాలవుతున్నారని ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ముఠా మేస్త్రి వెంకటరమణ శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల నుంచి ఇంటి పన్ను చెత్త పన్ను తీసుకోవడమే తోనే సరిపోతుంది కానీ ప్రజలకు ఎటువంటి సౌకర్యం కల్పించలేదని వాపోయారు వీరితోపాటు మెడికల్ రిపెండెంట్ నాయకులు కళాధరు సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీవర్గాలకు న్యాయం చెయ్యాలని పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసిన ముస్లీం మైనారిటీ నాయకులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గత ముప్పై ఏళ్లుగా ప్రాతినిధ్యం లేని ముస్లిం మైనారిటీ వర్గాలకు ఈ సారైనా న్యాయం చెయ్యాలనే వినతితో విశాఖ జిల్లా తెలుగుదేశం ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు విశాఖ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన పల్లా ముస్లిం మైనారిటీల న్యాయబద్ధమైన కోరికను అధిష్టానానికి తెలియచేసి న్యాయం చేసేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు అబ్దుల్ చిన్న రెహమాన్ మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలోని 34 అసెంబ్లీ నియోజక వర్గాల్లో ముస్లిం ఓటర్లు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయగల స్థాయిలో ఉన్నారని,1994 నుంచి నేటివరకూ ముస్లిం లకు ఉత్తరాంధ్ర జిల్లాలో ఎటువంటి అవకాశం లభించలేదని ఆవేదన వ్యక్తం చేసారు.ఇటీవలి కాలంలో ఏ శుభకార్యాలకు హాజరైనా తమ సామజిక వర్గ ప్రజలు రాజకీయ ప్రాధాన్యతపై విపరీత మైన వత్తడి తెస్తున్నారన్నారు.పార్టీ స్థాపించిన నాటినుంచి పార్టీ ని నమ్ముకుని ఉన్న తమ సామాజిక వర్గం వారు ఎంతోమంది ఉన్నారన్నారు.తమ సామజిక వర్గానికి టికెట్ కేటాయిస్తే వందకు వందశాతం గెలిపించుకుంటామని తెలిపారు. సామజిక న్యాయం,అభ్యర్థుల గుణగణాలు తదితర అంశాలను పరిగణన లోకి తీసుకుని తమ సామజిక వర్గానికి న్యాయం చెయ్యాలని కోరారు. తమ వినతిపై సానుకూలంగా స్పందించిన పల్లా శ్రీనివాసరావు కు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర ముస్లిం నాయకులు మహమ్మద్ జఫ్రుల్లా, మహమ్మద్ సలీం, షేక్ బాజ్జి, షేక్ కాలేషా, విశాఖపట్నం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు షేక్ రహంతుల్లా, మహమ్మద్ గౌస్, నాయకులు షేక్ రఫీ,షేక్ యాసిన్, సయ్యద్ హుస్సేన్, సయ్యద్ తానూష, అబ్దుల్ అజీజ్, అబ్దుల్ రహీం, నజర్,సయ్యద్ రబ్బాని, మహమ్మద్ అహ్మద్, జమిల్ అహ్మద్, ఆర్జిఎండి హిమాయత్ తల్లా, నౌషద్ తదితరులు వినతిపత్రమిచ్చిన వారిలో ఉన్నారు.

# కళాభారతిలో త్యాగరాజ కృతులకు "పట్టాభిషేకం"

## కమనీయంగా మాడవీధుల్లో ఊరేగింపు, త్యాగరాజ పంచరత్న సేవ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వయో భేదాన్ని మరచి ఆబాల గోపాలం రాగ తాళ మేళవింపుతో త్యాగరాజ కృతులు గానం చేస్తుంటే ఆహుతులు తన్మయత్వానికి లోనయ్యారు. వి ఎం డి ఏ నేతృత్వంలో త్యాగరాజ ఆరాధన ట్రస్ట్ ఆధ్వర్యంలో పితాపురం కాలనీలోని కళాభారతి ఆడిటోరియంలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఉదయం 7 గంటలకు ప్రాంగణంలోని త్యాగరాజస్వామికి, శ్రీ సీతారామ పరివారానికి అష్టోత్తర పూజలు నిర్వహించి కార్యదర్శి రాంబాబు త్యాగరాజ వేషధారి అయి ఉంచ వృత్తి చేస్తూ ముఖ్య అతిథి సంగీత కళానిధి డాక్టర్ నైవేలి సంతానగోపాలన, ట్రస్ట్ అధ్యక్షులు, సభ్యులు వెంటరాగా అసంఖ్యాకంగా కళాకారులు త్యాగరాజు కీర్తనలు గానం చేస్తూ ఉండగా కళాభారతి చూట్టూ మాడవీధులలో శోభయమానంగా ఊరేగింపు సాగింది. అనంతరం వేదికపై నేత్రపర్వంగా త్యాగరాజ ఘన పంచరత్న సేవ హృద్యంగా సాగింది. సుమారు 120 మంది వివిధ వాద్య కళాకారుల సమ్మేళనంతో గాయక బృందం వీనుల విందు చేసింది. గురువిళ్ళ తర్వాత గురువిళ్ళ అప్పన్న బృందం నాదస్వర కచేరి శ్రావ్యంగా సాగింది. ఉదయం నుంచి రాత్రి పర్యంతం 10 నిముషాలు వ్యవధితో 49 కచేరిలు, 15 నిమిషాలవి 2 కచేరిలు, 30 నిమిషాలువి 8 జరిగాయి.

మొత్తం 95 మంది కళాకారులు పాల్గొన్నారు.సీనియర్ కళాకారుల కచేరిలలో ప్రసిద్ధ వైలిన్ విద్వాంసులు ద్వారం దుర్గా ప్రసాదరావు కచేరి శ్రోతలను సమ్మోహితులను చేసింది. శారదా సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో వారి శిష్యులు పలు త్యాగరాజ కీర్తనలు గానం చేసి మెప్పించారు.

# వైయస్సార్ నూతన ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పేద ప్రజలం దరికీ ఆరోగ్య భరోసా అని కొగుంట సర్పంచ్ దాసరి సూర్య కుమారి వర హాలు అలాగే సచివాలయ కన్వీనర్ దాసరి వరహాలు అన్నారు. ఈ సంద ర్భంగా మండలంలో కవగుంట పంచా యతీ శివారు బుడ్డిబంధ గ్రామంలో సుమారు 67 కుటుంబాలకు వైయ స్సార్ ఆరోగ్యశ్రీ నూతన కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి వరకు ఆరోగ్యశ్రీ పథకంలో పలు రకాల జబ్బులకు సంబంధించి 2ం లక్షల రూపాయల వరకు మాత్రమే ఆరోగ్యశ్రీ కార్డు వర్తించేదని దానిని ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 25 లక్షల వరకు వైద్య ఖర్చులు పెంచడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆరోగ్యశ్రీ ద్వారా అనేక రకాల కార్పొరేట్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఉచితంగా వైద్యం అందుతుందన్నారు . ఆరోగ్యశ్రీ పథకమే లేకుంటే అనేకమంది పేద ప్రజలు కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక అనేక ప్రాణాలు కోల్పోయేవారు అన్నారు.కానీ ఈ ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టిన తరువాత అనేకమంది పేద ప్రజల ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఆరోగ్య శ్రీ పథకం లేనప్పుడు కార్పొరేట్ హాస్పటల్ దరిదాపులకు వెళ్లే ఆస్కారం ఉండేది కాదన్నారు. ధనవంతులు లక్షాధికారులు మాత్రమే ఖరీదైన వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు .కానీ నేడు ఆ పరిస్థితి నుంచి బయటపడి సామాన్య పేద ప్రజలు కూడా పెద్దపెద్ద ప్రైవేటు హాస్పిటల్ కి వెళ్లి ఉచితంగా వైద్యం చేయించుకొని వారి ప్రాణాలను కాపాడుకునే పరిస్థితి నెలకొందన్నారు .గతంలో ఇటువంటి పరిస్థితులు ఎన్నడు చూడలేదన్నారు. కాబట్టి ఈ పథకాలు పేద ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుస్తున్నాయి అన్నారు. ఇదిలా ఉండగా గ్రామాలలోనే హెల్త్ క్లినిక్లు, 104 ,108 ,ఫ్యామిలీ ఫిజిషియన్, ఆరోగ్య సురక్ష, మొదలగు వాటి ద్వారా పేద ప్రజలందరికీ గ్రామస్థాయిలోనే పైసా ఖర్చు లేకుండా వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు. వీటిని అన్నింటిని పేద ప్రజలందరూ పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్ ఎం. రవి గృహసారథి వీరభద్ర రాజు, మాజీ ఎంపిటిసి గొల్ల వరహాలు, శంకర్రావు, పట్టాలదొర, పలువురు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు గుర్తించడంలో శిక్షణ పొందిన జాగిలాలు సిద్ధం: జిల్లా ఎస్పీ

### డాగ్స్ కెన్నెల్‌ను ప్రారంభోత్సవం చేసిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ నర్సీపట్నం ఓ.ఎస్.డి ఆఫీస్ ప్రాంగణంలో పునర్నిర్మాణం చేసిన కట్టడంలో డాగ్స్ కెన్నెల్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ కెన్నెల్ లో రెండు జాగిలాలు రీటా (లేబ్రడార్ రిట్రీవర్ జాతి) దీని హ్యాండ్లర్ గా శిక్షణ పొందిన ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్స్ వి.సింహాచలం, బన్నీ (లేబ్రడార్ రిట్రీవర్ జాతి) దీని హ్యాండ్లర్ గా మరొక ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్స్ డి.ఎస్.నాయుడు, వీరు విజయవాడలో సంవత్సరం పాటు గంజాయి ఇతర మాదకద్రవ్యాల గుర్తించేం దుకు వీలుగా జాగిలాలతో పాటు ప్రత్యక శిక్షణ పొందారు.

ముఖ్యంగా అనకాపల్లి జిల్లాలో గంజాయి రవాణా అరికట్టేందుకు రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, వివిధ చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలు, లగేజ్ బ్యాగులను తనిఖీలను ఈ జాగిలాలతో తనిఖీలు చేయడం ద్వారా మరింత పటిష్టంగా గంజాయి అక్రమ రవాణా దారులను అరికట్టవచ్చని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సబ్ డివిజన్ అధికారి అధిరాజ్ సింగ్ రాణా, ఐపీఎస్., అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణ రావు, డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, సతీష్, వెంకట్రావు, గణేష్, హరి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గత ఐదు రోజులుగా నీటి ఇబ్బందులు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకు వేలి మండలం పెదలబుడు పంచాయతీ అరకు వేలి గ్రామంలో గత ఐదు రోజుల నుంచి వీధి కుళాయిలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే కొళాయిలు మరమ్మతులు చేసి మంచినీటి సౌకర్య సమస్యను పరిష్కరించవలసిందిగా గ్రామ ప్రజలు వాపోతున్నారు గ్రామంలో ఎక్కువమంది ప్రజలు వీధి కుళాయిలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు గత ఐదు రోజులుగా కులాలు రాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు ప్రతిరోజు కొళాయిలు వదిలే టైమును మరికొంత పెంచితే బాగుంటుందని సంబంధిత అధికారులను ఆదివాసి గిరిజన మహిళా సంఘం డిమాండ్ చేస్తుంది దగ్గర దగ్గరగా ఇలా కుళాయిలు పాడవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు తక్షణం సమస్య పరిష్కారం చేసి మరలా సమస్య పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరుతున్నాం రాష్ట్ర కమిటీ సభ్యులు వి వి జయ ఆదివాసి గిరిజన మహిళా సంఘం మండల సెక్రెటరీ కె శశికళ మండల కమిటీ సభ్యులు సన్యాసమ్మ సుమిత్ర తదితరులు వాపోతున్నారు.

## జనసేన పార్టీలో చేరిన మహిళలు, యువకులకు పార్టీ కండువా వేసి స్వాగతం పలికిన నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జనసేన పార్టీలో ఈరోజు శివాజీపాలెం క్యాంప్ కార్యాలయంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలో మహిళలు, యువకులు జన సేన పార్టీ లో చేరారు. వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో వివిధ పార్టీల నుంచి జనసేన పార్టీ లో చేరికతో పార్టీ మరింత బలోపేతానికి అవకాశం ఉందని అన్నారు. రోజూ రోజుకు జనసేన పార్టీ వైపు అందరూ అడుగులు వేయడం శుభ పరిణామం అని అన్నారు. తూర్పు నియోజకవర్గ మత్స్యకార నాయకులు ఉమ్మిడి నాగేశ్వర రావు గారు, 31, 32 వార్డ్ నుంచి గొర్ల వెంకటలక్ష్మి, సరస్వతి, గండికోని పుష్ప, నరాలసంధ్య , అంగడి ఎల్లమ్మ, మురళి, గోవిందరావు, గంగమ్మ, సత్యవతి, దేవరాజు, బాలమురళీకృష్ణ ,అంగడి త్రినాథ్, చిన్నమ్మలు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అనంతరం వివిధ వార్డ్ ల నుంచి జనసేన పార్టీ నాయకులు వంశీ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు.

## లక్ష్మీ నరసింహస్వామివారిని దర్శించుకున్న ఎండోమెంట్ ట్రిబ్యునల్ జడ్జ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**సింహాచలం శ్రీశ్రీశ్రీ వరహ లక్ష్మీనరసింహస్వామిని బుధవారం శ్రీ ఆంధ్ర ప్రదేశ్ హానర్ బుల్ ఎండోమెంట్ ట్రిబ్యునల్ జడ్జ్ హరినాథ్ దర్శించుకున్నారు వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి సాదర స్వాగతం పలికి నాదస్వర వేదమంత్రాలతో బేడ మండపం ప్రదక్షణ కప్ప స్తంభం ఆ లింగనము అనంతరము స్వామివారి దర్శనము తదుపరి శ్రీ స్వామివారి వేద పండితులచే వేద ఆశీర్వచనము ఇచ్చి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాసమూర్తి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## టెక్నీకల్ అసిస్టెంట్‌కి ఉత్తమ అవార్డు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 26న జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగిందని టెక్నికల్ అసిస్టెంట్ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 26న నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తమకు జిల్లా ఉత్తమ అవార్డు జరిగిందన్నారు. రావికమతం మండలంలో టెక్నికల్ అసిస్టెంట్గా తమ ఉత్తమ సేవలను గుర్తించడం జరిగింది అన్నారు. అంకితభావంతో పనిచేసిన ప్రతి ఉద్యోగికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, అలాగే అధికారుల వద్ద, గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధుల వద్ద, ఉపాధి కూలీల వద్ద, మంచి పేరు ప్రఖ్యాతలు గుర్తింపు ఉంది. అలాగే విధి నిర్వహణలో ఎటువంటి అవకతవకలు లేకుండా క్షేత్రస్థాయి ఉద్యోగులకు సహాయ సహకారాలు అందిస్తూ నిబద్ధతతో పనిచేసిన వ్యక్తి మోహనకు ఈ జిల్లా ఉత్తమ అవార్డుపట్ల రావికమతం మండలం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం గౌరవ అధ్యక్షులు, ఆగ్రా అడ్వైస్ రీ కమిటీ చైర్మన్ దాసరి వరహాలు కవగుంట సర్పంచి దాసరి సూర్యకుమారి వరహాలు అభినందనలు తెలిపారు. మునుముందు ఇటువంటి జిల్లా , రాష్ట్ర స్థాయి అవార్డులు మరెన్నో పొందాలని, ఆ దేవుడు మీకు మీ కుటుంబానికి ఆయురారోగ్యాలు అందించాలని వారు కోరారు.

## సీసీటీవీ కెమెరాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం వలన నేరాలు నిరోధించవచ్చు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో గవరపాలెంలో సంచలనం కలిగించిన వృద్ధురాలిపై హత్యాయత్నం కేసులో నిందితుని పోలీసులు అరెస్టు చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ముద్దాయి అయిన మల్ల గోవింద అను వ్యక్తిని అనకాపల్లి పట్టణం, సంతబయలు జంక్షన్, శ్రీ నూకాంబికా టిఫిన్ సెంటర్ వద్ద అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 6 1/2 తులాలు 4 పేటల బంగారు చైన్ మరియు ఒక %ూ్రా 31 జు% 3495 నెంబర్ గల స్కూటీ మోటార్ సైకిల్ ను పార్క్ సెంటర్ లో ఉన్న తన యొక్క స్టార్ సిటీ కేబుల్ ఆఫీస్ వద్ద స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణ మాట్లాడుతూ త్వరితగతన నిందితుడిని అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నందుకు అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఇటువంటి నేరాలు కట్టేందుకు, నిందితులను గుర్తించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సీసీటీవీ కెమెరాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలను ప్రజలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సంఘటన వివరాలు తెలుపుతూ కర్రీ లక్ష్మీనారాయణమ్మ అనే వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో సిటీ కేబుల్ మల్ల గోవింద అనే వ్యక్తి ఇంట్లో ప్రవేశించి ఒంటరిగా ఉండడంతో ఆమె మెడకు తువాలు చుట్టి హత్యాయత్నం చేశాడు. గోవిందతో పెనుగులాడిన వృద్ధురాలు కోల్పోవడంతో మరణించింది అని భావించి గోవిందా ఆమె ఒంటిపై ఉన్న ఆరున్నర తులాల బంగారు అభరణాలను ఎత్తుకుపోయాడు. ఆమె కుమారుడు కర్రీ కిషోర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేశారు. దర్యాప్తులో ఇంట్లో ఉన్న సిసి కెమెరాలు సంఘటన దృశ్యం ఆధారంగా పోలీసులు నిందితుని గుర్తించి అరెస్టు చేశారు. వృద్ధురాలు లక్ష్మీనారాయణమ్మను అనకాపల్లి ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి అనంతరం విశాఖ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం నిమిత్తం ఆమెను చేర్చారు. మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు అదునపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పి వి.సుబ్బరాజు, అనకాపల్లి టౌన్ ఎస్.హెచ్.ఓ జి.శంకర్రావు, ఎస్సై పి.సింహాచలం పాల్గొన్నారు.

## కళ్యాణ మండపాన్ని అందరూ వినియోగించుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం బోయ గూడెంలో గల ముదిరాజ్ కళ్యాణ మండపంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ కోరారు. ఈ మేరకు దాడి రత్నాకర్ తన సొంతనిధులతో ఇక్కడ గల కళ్యాణ మండపానికి అవసరమైన మరమ్మత్తులు చేయించిన నేపథ్యంలో బుధవారం రత్నాకర్ చేతులమీదుగా కళ్యాణ మండపాన్ని పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో రత్నాకర్ మాట్లాడుతూ ఇటీవల తాను బోయగూడెంలో పర్యటించినప్పుడు శిథిలావస్థకు చేరుకొని వృధాగా ఉన్న కళ్యాణ మండపాన్ని సందర్శించడం జరిగిందని, దీంతో ఈ ప్రాంతవాసుల కోరిక మేరకు తన సొంత నిధులతో మండపం వినియోగంలోకి వచ్చే విధంగా అన్ని మరమ్మత్తులు చేయించడం జరిగిందన్నారు. ఈసారి ఈ ప్రాంతవాసులు చిన్న చిన్న కార్యక్రమాలు, పంక్షన్లు ఇక్కడే నిర్వహించుకోవచ్చన్నారు. కళ్యాణ మండపంలో అవసరమైన లైట్లు, ఫ్యాన్లు కూడా ఏర్పాటు చేశామన్నారు. అలాగే ప్రతీ గ్రామానికి రామాలయం ఎంతో అవసరమని, రాముని ఆశీస్సులు అందరికీ ఎల్లవేళలా ఉండాలని అయితే ఇక్కడ గల రామాలయం శిథిలావస్థకు చేరుకుందని, మరో ఆరు నెలలోనే రామాలయం పున:నిర్మాణానికి తనవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి జరిగింది తప్ప అప్పటి నుంచి ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని రత్నాకర్ పేర్కొన్నారు. రత్నాకర్ సొంత నిధులతో కళ్యాణ మండపానికి కొత్త రూపురేఖలు తెచ్చినందుకు ఈ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము పరమేశ్వరరావు, మైపాలి శ్రీనివాసరావు, మైపాలి నూకరాజు, తాడి రవిగణేష్, మొలుగు కూర్మారావు, అంగులూరి కౌశిక్, మైపాలి గోపీకృష్ణ, జయవరపు సత్తిబాబు, దూలం త్రినాధ్, జ్వాల వెంకటేష్, మొలుగు నాగార్జున, కాకర యుగంధర్ తోపాటు పాలిమేర మణి, ఎ.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నిఘా ముమ్మరం చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె.వి.మురళీక్రిష్ణ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి, దర్యాప్తు లో ఉన్న సాధారణ, తీవ్రమైన మరియు ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో యాక్ట్ కేసులు, 174 సిఆర్.పి.సి. కేసులు, గంజాయి కేసులు మరియు మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా చట్ట పరిధిలో పని చేయాలి. ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నిఘా ముమ్మరం చేయాలని, ట్రబుల్ మాంగర్లు, చెడు నడత కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలి. మద్యం,గంజాయి,నాటు సారా నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అదే విధంగా చెక్ పోస్ట్ ల వద్ద ముమ్మర వాహన తనిఖీలు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను అమలు చేయాలని ఆదేశించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారులపై బ్లాక్ స్పాట్ లు గుర్తించి మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి తగు నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడమైనది.

ఈ సమావేశంలో ప్రతిభ కనబరిచిన 9 మంది అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలతో జిల్లా ఎస్పీ సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సబ్ డివిజన్ ఆఫీసర్ అది రాజ్ సింగ్ రాణా అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, పి.సత్యనారాయణ రావు, డీఎస్పీలు వి.సుబ్బరాజు, కె.వి.సత్యనారాయణ, ఇనస్పెక్టర్ లు లక్ష్మణ మూర్తి, చంద్ర శేఖర్, అప్పల నాయుడు, కుమార స్వామి, ఎస్సై రఘువర్మ మరియు జిల్లాలోని ఇతర సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## శంకరమఠంలో జరిగిన, విప్రోత్సవ నిర్వాహక సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శంకరమఠంలో జరిగిన, విప్రోత్సవ నిర్వాహక సమావేశం చాలా విజయవంతమైంది. నగరంలోని బ్రాహ్మణ పెద్దలందరూ ఈ సమావేశంలో పాల్గొని సభ విజయవంతం కావడానికి పలు సూచనలు సలహాలు చేశారు.

ముఖ్యంగా పబ్లిసిటీ మెటీరియల్ బ్యానర్లు, కరపత్రాలు, స్టిక్కర్లు, పంపిణీ చేయడం జరిగింది.

వీటిని తీసుకు వెళ్లిన వారు త్వరితగతిన వినియోగంలోకి తీసుకువచ్చి, విప్రోత్సవాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తారని ఆశిస్తున్నాం.

## తమ సమస్యలుపై డీఈఓ కు వినతి పత్రం సమర్పించిన రిటైర్డ్ ఉపాధ్యాయులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రెండు సంవత్సరాల క్రితం పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు తమ జీతాల నుండి ప్రభుత్వం వద్ద దాచుకున్న డబ్బు నేటికి రాక అనేకమంది ఉపాధ్యాయులు దీనస్థితిలో ఉన్నారని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ ఉపాధ్యాయ సమస్యలపై అనకాపల్లి జిల్లా డీఈవో వెంకటలక్ష్మి దృష్టికి తీసుకొని వెళ్లి మెమొరాండం సమర్పించారు. వైసిపి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఉన్నతాధికారులు విడతల వారీగా చెల్లిస్తామని చెప్పినప్పటికీ ఆ దిశగా ప్రభుత్వం చర్యలు లేవని సంవత్సరాలు తరబడి ఎదురుచూస్తున్న సకాలంలో పెన్షన్ రావడం లేదని, ఇక మేము దాచుకున్న గ్రాట్యూట్, జిపిఎఫ్, ఇతర ప్రయోజనాలు పదవీ విరమణ చేసిన వారికి ఇవ్వవలసిన బకాయిలు 31,800 కోట్లుఉన్నాయని, ఇవి కాక 11 నెలల నుంచి సిపి ఎస్ కాంట్రిబ్యూషన్ జమ చేయలేదని అలాగే ఐదు నెలలు జమ గాని జిపిఎఫ్ మొత్తం ఉద్యోగుల జీతాలు నుండి మినహాయించి ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి ప్రభుత్వంలో ఉందని అన్నారు. జగన్ ఇచ్చిన హామీల గురించి అడిగిన దగ్గర నుండి ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని సత్యనారాయణ అన్నారు. ఇక నాలుగ నెలల ముందు ప్రభుత్వం గడువ ముగుస్తుందని, ఇప్పటికైనా ఉద్యోగులకి రావలసిన బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని సత్యనారాయణ బుద్ధ కాశీ కాండ్రేగుల ఉమాశంకర్ దొడ్డి రమేష్ తదితరులు డిమాండ్ చేశారు.

## శ్రీ సూర్యపీఠం వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అలజంగి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో కొలువైన సూర్యపీఠం వార్షికోత్సవ కార్యక్రమం నేడు నిర్వహిస్తున్న సందర్భంగా ఆలయం ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన చేతులు మీదుగా ఆలయం కార్యక్రమాలు యొక్క ఆహ్వాన పత్రికలను ఇతర పెద్దలు, అర్చకులతో కలిసి విడుదల చేయడం జరిగింది. అలాగే ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకం చేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఎక్స్ వైస్ చైర్మన్ బెలగాం జయబాబు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాల వారీగా ప్రస్తుత జనాభా



1. ఇండియా- 1.436 బిలియన్, 2. 1.425 బి, 3. అమెరికా- 341 మిలియన్, 4. ఇండోనేషియా- 278 ఎం, 5.5- 243 ఎం, 6. నైజీరియా 226 ఎం, 7. బ్రెజిల్-217 ఎం, 8. బంగ్లాదేశ్- 173 ఎం, 9. రష్యా- 144 ఎం, 10.మెక్సికో- 129 ఎం,

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ను జాయిన్ చేసేందుకు అధ్యాపకులు అన్వేషణ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ జూనియర్ కళాశాల పార్వతీపురం ప్రిన్సిపల్ జే. రామారావు ఆధ్వర్యంలో అధ్యాపకులు 7 బృందాలుగా ఏర్పడి, పార్వతీపురం పరిసరాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కు వెళ్లి ప్రభుత్వ కళాశాల, పార్వతీపురంలో జాయిన్ కావాలని 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని ,విద్యార్థులకు అధ్యాపకులు కోరడమైనది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి. రవికుమార్, ఎస్. శ్రీనివాసరావు, సుకన్య, శాంతి, ధనలక్ష్మి, లక్ష్మణరావు, రామకృష్ణ, సత్యనారాయణ, శర్మ, శివ, కైలాష్, రవికాంత్, డి.టి. నాయుడు, తేజ ,వెంకటేశ్వరరావు, బాబ్జీరావ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈరోజు ఉల్లి భద్ర ,గరుగుబిల్లి, రావుపల్లి ,కొత్తూరు ,జిల్లా పరిషత్ హై స్కూల్ కి అధ్యాపకు వెళ్లి ప్రభుత్వ కళాశాలలో ఉన్న సౌకర్యాలను విద్యార్థులకు మరియు ఎంఈఓ నాగభూషణ్ గారికి మరియు హెచ్ఎం లకు ప్రభుత్వ కళాశాల, పార్వతీపురంలో ఉన్న అవస్థాపన సౌకర్యాలను తెలియజేయడం జరిగింది.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పరిధిలోని చినగదిలి వద్ద గల ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని నిశితంగా గమనించారు. వివిధ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదాముల లోపల గల వీవీ ప్యాట్లను, ఇతర సామగ్రిని పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి సిబ్బందికి, అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతా ప్రమాణాల్లో ఎటువంటి లోపం ఉండరాదని, అందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటన కార్యక్రమంలో వెంట వివిధ పార్టీల ప్రతినిధులు, భీమిలి ఆర్.డి.ఓ భాస్కర్ రెడ్డి, రూరల్ మండల తహశీల్దార్ రమణయ్య, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జాతీయ యూత్ గేమ్స్ పోటీలలో డైట్ (అటానమస్) కాలేజ్ విద్యార్థి కి గోల్డ్ మెడల్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 19నుండి 22 తేదీ వరకు గోవా లో జరిగిన యూత్ గేమ్స్ కౌన్సిల్ ఆఫ ఇండియా నిర్వహించిన వాలీబాల్ పోటీలలో స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం లో డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతున్న దాడి యశ్వంత్ నాయుడు స్వర్ణ పథకం సాధించారని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ టోర్నమెంట్ మొత్తం 30 వాలీబాల్ టీమ్స్, 600మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి. సిహెచ్ శ్రీనివాస రావు తెలిపారు. తమ కళాశాల విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ కె.పార్వతి,అకాడమిక్ కోఆర్డినేటర్ ఎ .కృష్ణనాగ్, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## గిరిజన గ్రామాలలో ఆరోగ్యం పట్ల అలసత్వం వహించరాదు

**పార్వతీపురం,కొమరాడ, (విశాఖ సమాచారమ్):** మండలంలో మారుమూల గిరిజన గ్రామం రెబ్బ గ్రామాన్ని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు తన వైద్య బృందంతో బుధవారం సందర్శించారు. గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిస్థితులపై వైద్య సిబ్బంది ని ఆరా తీశారు. అక్కడ నిర్వహించిన వైద్య శిబిరాన్ని తనిఖీ చేసి జ్వర లక్షణాలతో ఉన్నవారికి నిర్వహించిన రక్త పరీక్షలను,వాటి నివేదికలను పరిశీలించారు. వారికి తగు మందులు అందజేసి ప్రతీ రోజూ పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.మారు మూల గ్రామం అయినందున అవసరమైన మందులు,పరీక్షలు గ్రామంలో అందుబాటులో ఉంచాలని,ఎప్పటికప్పుడు గ్రామంలో ఆరోగ్య సర్వే చేసి నివేదికలను విధిగా ఆరోగ్య కార్యాలయానికి తెలియ జేయాలని సిబ్బందిని ఆదేశించారు. జ్వరాలను గుర్తించడంలో అలసత్వం వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.అక్కడ ప్రజలతో డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ ఆరోగ్య పరంగా ఏ సమస్య వచ్చినా వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలని అవసరమైన మందులు,పరీక్షలు సిద్ధంగా ఉన్నాయన్నారు.త్రాగు నీటిని కాచి చల్లార్చి తీసుకోవాలని సూచించారు.అనంతరం ఆయన దోమల ప్రభావిత ప్రదేశాలను పరిశీలించి,వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని,అవసరమైన చోట పారిశుధ్య నిర్వహణ చేయించాలని పంచాయతీ సెక్రటరీ, సూపర్ వైజర్స్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బి.శామ్యూల్, ఏఎంఓ సూర్యనారాయణ, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావడానికే ఆడుదాం ఆంధ్రా పోటీలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** క్రీడాకారులలోని క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావడానికే ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి జేసీ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఆడుదాం ఆంధ్రా అని జేసీ అన్నారు.

గ్రామ,మండల, నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఆడుదాం ఆంధ్రా పోటీలలో పాల్గొని, గెలుపొంది, జిల్లా స్థాయికి వచ్చిన వారికి జేసీ అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో కబడ్డీ,క్రికెట్,కోకో, వాలిబాల్, బ్యాట్మెంటెన్ పోటీలు జరుగుతాయని, వాటిలో కూడా గెలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి ఉండాలని అదే మన భవిష్యత్ ని నిర్దేశిస్తుందన్నారు.విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలు జరుగుతాయని, జిల్లాలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొని, గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఎటువంటి వివక్షతా లేకుండా పారదర్శకంగా పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. క్రీడల్లో తుది నిర్ణయం న్యాయ నిర్ణేతలదేనన్నారు.

జిల్లా ప్రాధికారిక సంస్థ అధికారి ఎస్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత రెండు నెలలుగా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలలో ఈ పోటీలు జరుగుతున్నాయన్నారు. అందులో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలలో జరిగే ఆడుదాం ఆంధ్రా పోటీలలో పాల్గొనే అవకాశం కలిగిందని తెలిపారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి బి.జగన్నాధరావు మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక స్థైర్యం, ఫిజికల్ ఫిట్నెస్ కలుగుతాయన్నారు. క్రీడల వల్ల ఆరోగ్య సమస్యలు రావని, ఆరోగ్యం ఉంటారని పేర్కొన్నారు. పి.ఇ.టి. అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మురళి మాట్లాడుతూ క్రీడాకారులు మూడు స్థాయిలలో గెలుపొందిన జిల్లా స్థాయికి వచ్చారని, కష్టానికి ఫలితం రావాలంటే రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొని, గెలవాలన్నారు.

అనంతరం బాణాసంచాతో క్రీడాలను ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ క్రీడాకారులతో కలిసి వాలీబాల్,కబడ్డీ ఆడి వారిలో ఉత్సాహన్ని నింపారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం పురపాలక సంఘ అధ్యక్షులు గౌరీశ్వరి, జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్, పి.ఇ.టి.అధ్యక్షులు పి.రామకృష్ణ, ఎస్.జి.టి.సెక్రటరీ డి.టి.గాంధీ, కో ఆర్డినేటర్ గోవిందరావు,నాలుగు నియోజకవర్గాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని చూరగొన్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** వైయస్ఆర్ ఆసరా పథకంను 4 విడతలలో పూర్తి చేసి రాష్ట్ర మహిళాల ఆర్థిక స్వాల్లంబనకు పాటుపడినారు మన సీఎం వైయస్ జగన్మోహన్రెడ్డి ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం నియోజకవర్గం బలిజిపేట మండలం కేంద్రంలో వైయస్ఆర్ ఆసరా 4వ విడత మండల స్థాయి ప్రారంభం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వేలాదిమంది లబ్ధిదారులు స్వచ్ఛందంగా పాల్గొని తమకు అండగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ద్వారా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. వైయస్ఆర్ ఆసరా పథకం ద్వారా ఈ 4 విడతలుగా మొత్తం 30.41 కోట్ల రూపాయల మేర రుణ మాఫీ చేయగా ఒక్క 4వ విడత ద్వారా మొత్తం 1315 స్వయం సహాయక సంఘాలులో గల మొత్తం 14,789 మంది మహిళా సభ్యులకు 7.59 కోట్ల రూపాయలు నేడు వాళ్ళ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఒక కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టడం, ముందుకు నడపడం అన్నది ఆకుతుంభం మహిళ చేతిలో ఉన్నదని, వారు ఆర్థికంగా ముందుకు సాగితే ఆ కుటుంబంతో పాటు యావత్ రాష్ట్రము కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది అని గట్టిగా నమ్మిన మన సీఎం వైయస్ జగన్ నాడు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు స్వయం సహాయక సంఘాలకు చెందిన 25 వేళ కొట్ల పైపబడి రుణాన్ని 4 విడతల్లో మాఫీ చేస్తాను అని నాడు చెప్పిన విధంగా నేడు 4వ విడత ద్వారా మొత్తం హామీని నెరవేర్చడం జరిగింది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతులు మీదుగా మహిళా సంఘాల సభ్యులకు చెక్కును అందజేశారు. అలానే మహిళలు అంతా కలిసి వైయస్ జగన్ చిత్ర పఠానికి పాలాభిషేకం చేసి వారి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు, స్టేట్ డైరెక్టర్లు, ఏ ఏం సి డైరెక్టర్లు, పిఎసియే చైర్మన్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, మహిళా లబ్ధిదారులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడదూరంలో పార్వతీపురం పట్టణం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అభివృద్ధికి ఆమడదురం లో పార్వతీపురం పట్టణం ఉందని పార్వతీపురం తెలుగుదేశం ఇంచార్జి బోనెల విజయచందర్ విమర్శించారు. బుధవారం పార్వతీపురం పాత బస్టాండ్ లో రోడ్లు పై బైటయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రోడ్లు సౌకర్యం అన్ని విధాలుగా పట్టణ అభివృద్ధి సాధ్యం.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్వతీపురం పట్టణాన్ని గాలికి వదిలేశారన్నారు.ఫొటోలు కు పోజులు ఇస్తున్నారు తప్ప అభివృద్ధి ఆమడ దూరంలో ఉందన్నారు. అన్ని రంగాల్లో పట్టణాన్ని వెనక్కు నెట్టి వేశారని ప్రస్తుతం రోడ్ల అధ్వాన స్థితి వలన తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు . కానీ అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 4 సంవత్సరాలు గడుస్తున్నా అధికారులు మాత్రం ఇంకా నిద్దుర పోవడం గమనార్హం ప్రజలు ప్రాణాలుతో ఆటలు ఆడుతున్నారన్నారు..ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తిరిగే పరిస్థితి నెలకొందన్నారు..వైసీపీ ప్రభుత్వం చేసింది గోరంత చెప్పింది కొండంత పార్వతీపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బోనెల విజయ చంద్ర నిప్పులు వర్షం కురిపించారుఈ కార్యక్రమం లో టి ది పి నాయకులు భార్గన సీతారామ్, గొట్టాపు వెంకట నాయుడు, కోరాడ నారాయణ రావు, పోల సత్యన్నారాయణ, గోరజాణ చంద్రమౌళి, బోను చంటి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెసి మయూర్ అశోక్ సేవలు ప్రశంసనీయం : కలెక్టర్

**విజయనగరం:** జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లాలో అందించిన సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. విశాఖపట్నం జెసిగా బదిలీ పై వెళ్తున్న మయూర్ అశోక్ ను కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం సాయంత్రం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. జిల్లా రెవెన్యూ అసోసియేషన్, జిల్లా పౌర సరఫరాల శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో, కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జెసి సేవలను, పనితీరును, సుగుణాలను ప్రశంసించారు. ఏ పనినైనా పూర్తి చేయాలన్న దృక్పథంతో ఉంటారని చెప్పారు. తన సబ్జెక్టులతో బాటు, ఇతర అంశాలపై కూడా దృష్టిపెట్టి పూర్తి చేసేవారని చెప్పారు. ఏ అంశాన్ని అయినా క్షుణ్ణంగా అధ్యయనం చేసి, దానిపై పూర్తి పట్టు సాధిస్తారని అన్నారు. జెసి పోస్టు చాలా కీలకమని, దానిని మయూర్ అశోక్ విజయవంతంగా నిర్వహించారని కలెక్టర్ కొనియాడారు.

జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు తాడ్డి గోవింద, తహశీల్దార్ అరుణకుమారి, డీఎస్వో కె.మధుసూదనరావు, ఎడి సర్వే త్రివిక్రమరావు, జేడీఏ తారకరామారావు, మెప్మా పిడి సుధాకరరావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ జగదీష్, సి.ఎస్.డి.టి. రవిశంకర్, ఎస్.డి.సి వెంకటేశ్వర రావు, ఆర్డీవో ఎం.వి. సూర్యకళ, డిఆర్ఓ ఎస్.డి.అనిత, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మాట్లాడారు. జిల్లాలో జెసి అందించిన సేవలను, ఆయన స్నేహ పూర్వక నడవడికను, వ్యవహార శైలిని కొనియాడారు. తమకు జెసి తో ఉన్న అనుబంధాన్ని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తాడ్డి గోవింద, ప్రధాన కార్యదర్శి ఐ.సూర్య, అసోసియేషన్ నాయకులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది, మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతలు చేపట్టిన జెసి కె.కార్తీక్



**విజయనగరం:** జిల్లా జాయింట్ కలెక్టర్ గా కొల్లాబత్తుల కార్తీక్ బుధవారం బాధ్యత స్వీకరించారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా జేసీగా పనిచేసిన ఆయన, జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా బదిలీపై వచ్చారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం జెసి కార్తీక్ కు వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపై దృష్టి పెడతానని చెప్పారు. ముఖ్యంగా విజయనగరం ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియోజకవర్గం పై దృష్టి సారిస్తానని, ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు. రెవెన్యూ అంశాలతో బాటు అసైన్ భూముల క్రమబద్ధీకరణ, నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు, కౌలు రైతులకు రుణాలు, పంట కోత ప్రయోగాలు మొదలగు అంశాలతో పాటు ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చి వేగవంతం చేస్తామన్నారు.

అనంతరం రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక తదితర శాఖల అధికారులతో సమావేశం అయ్యారు. ఆయా శాఖల ప్రగతిపై జెసి చర్చించారు.

## మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా విజయవంతం చేయండి : ఏపీటీఎఫ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ వెంటనే అమలు చేయాలని, బదిలీలు- పదోన్నతులు తక్షణం కల్పించాలని, పిఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని, ఎమ్ ఇఓ, డివైఈఓ పోస్టులు మంజూరు చేయాలని, నూతన మున్సిపల్ పాఠశాలలు జనాభాకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని కోరుతూ తే01-02- 2024ది ఉదయం 10గంటల నుండి శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఏపిటిఎఫ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాను ఉపాధ్యాయులంతా తప్పక హాజరై విజయవంతం చేయాలని ఏ పి టి ఎఫ్ శ్రీకాకుళం జిల్లాశాఖ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్, ప్రధాన కార్యదర్శి బి. సుభాష్ బాబు, ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి ఉపాధ్యాయులు ధర్నా విజయం చేయడానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రకటన విడుదల చేసిన వారిలో కార్యదర్శులు చాపలి శ్రీనివాస్, దాసరి రామ్మోహన్ రావు, వి. నవీన్. కుమార్ మరియు రాష్ట్ర కౌన్సిలర్ సదాశివుని శంకరరావు ఉన్నారు.

## భీమిలి నియోజకవర్గంలో జనసేన పార్టీ పంచకర్ల సందీప్ పాదయాత్ర ప్రారంభోత్సవం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజకవర్గ పరిధిలో తగరపువలస జంక్షన్ లో స్థానిక జనసేన ఇంఛార్జి పంచకర్ల సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర లో పాల్గొన్న జనసేన నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ ఈరోజు భీమిలి నియోజకవర్గ ఇంచార్జి పంచకర్ల సందీప్ ఆధ్వర్యంలో GVMC 1వ వార్డు తగరపువలస రామాలయం వద్ద నుంచి చేపట్టిన పాదయాత్ర లో విశాఖ నగర జనసేన అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ యాదవ్ మీడియా తో మాట్లాడుతూ ప్రజలంతా మార్పు కావాలని కోరుతున్నారని, వైసీపీ ప్రభుత్వం గద్దె దిగిపోయే సమయం ఆసన్నమైందనీ అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీ ప్రభుత్వం అనేక అమలుకు నోచుకోని వాగ్దానాలు చేస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నా రని తెలిపారు. త్వరలో జనసేన టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, ప్రజా ప్రభుత్వం వస్తుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, అధిక సంఖ్యలో యువత, వీర మహిళలు , భీమిలి నియోజకవర్గ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలపై ఫిర్యాదు చేయండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రజా పంపిణీ వ్యవస్థపై ఫిర్యాదులకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు పాడేరు డివిజన్ సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాడేరు డివిజన్ పరిధిలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిర్వహిస్తున్న బియ్యం పంపిణీ, ఇతర రేషన్ సరుకుల సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరిగినా, సక్రమంగా పంపిణీ జరగకపోయినా, బియ్యం పక్క దారి పట్టినా, ఇతర సమస్యలపై ఫిర్యాదులు చేయవచ్చని, తగు సలహాలు సూచనలు ఇవ్వవచ్చని ఆమె తెలిపారు. ఫిర్యాదులకు 94409 33450 నంబరుకు ఫోన్ ద్వారాగాని, వాట్స్ యాప్ సందేశం ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదు దారులు పూర్తి వివరాలు, ఫోన్ నంబరు తెలియజేయాలని ఆమె సూచించారు.

# నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నక్కపల్లి యాబై పడకల ఆసుపత్రి వద్ద ధర్నా చేశారు, అనంతరం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విశాల్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గల జాతీయ రహదారిపై నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని,ఈ ప్రమాద బాధితులను నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొని రాగా ఇక్కడ గల వైద్యులు ప్రాథమిక వైద్యం అందించి, మెరుగైన వైద్యం అందించడానికి సౌకర్యాలు లేక, అనకాపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కానీ, విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రి కి కానీ రిఫర్ చేస్తున్నారు,ఈ క్షతగాత్రులు ఈ మార్గం మధ్యలో నే వైద్యం అందక మరణిస్తున్నారు ఈ విధంగా అనేక కుటుంబాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ఇప్పటికే పాయకరావుపేట తాండవ బ్రిడ్జి దగ్గర నుండి ఎలమంచిలి బైపాస్ వరకు ఈ ప్రాంతాన్ని యాక్సిడెంట్స్ జోన్ గా ప్రకటించిందన్నారు కావున ఈ నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయడం అన్ని విధాలుగా అవసరం అని అన్నారు అదేవిధంగా జిల్లా లు విభజన సందర్భంగా స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి గారే జిల్లా కోక ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు కావున నక్కపల్లిలోనే ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయడం సముచితం అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు ఎం.మహేష్ బాబు, బి.రాము, జి.రమణ, ఎం.బాపూజీ, ఎ.అప్పలరాజు,బి.రమేష్, ఎం.శ్రీని వాస్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# జనక్షేత్రంలో జగనన్న కే జనం జేజేలు పలుకుతున్నారు అంటున్న అవంతి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 4వ విడత ఆసరా కార్యక్రమం 1వ వార్డు లో ఘనంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమం కి విచ్చేసిన అవంతి కి 1వ వార్డు నాయకులు ఘనంగా సాదర స్వాగతం పలకడం జరిగింది.

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అవంతి ప్రారంభించగా డ్వాక్రా ఉద్యోగులు జగనన్న పొటో తో కలిపి నవరత్నాలు రూపంలో అల్లిన ముగ్గును అందరిని ఆకర్షితులు ను చేసింది.

కార్యక్రమంలో భాగంగా 1వ వార్డు కొండపేట నందు సామాజిక భవనం నిర్మాణం కై 30లక్షలు మరియు పార్కును అభివృద్ధి చేయుటకు 19.50 లక్షలు రూ మరియు బంగ్లామెట్ట జంక్షన్ నుంచి వైయస్సార్ విగ్రహం వరుకూ సెంట్రల్ మీడియన్ ను పునరుద్ధరణ చేయుటకు 30.30 లక్షలు రూ అంచనా విలువ జీవియంసి సాధారణ నిధులు తో పలు అభివృద్ధి పనులకు అవంతి చేతులు మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది.

1వ వార్డు లో 4వ విడత ఆసరా పథకం ద్వారా 9,96,23,116 రూ లబ్ధి చెక్కును అవంతి చేతులు మీదుగా మహిళలకు అందివ్వడం జరిగింది.

జగనన్న పాలనలో లబ్ధిపొందిన మహిళలు సంతోషంతో వారు పొందిన లబ్ధి కోసం జగనన్న పాలనపై హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడటం జరిగింది.

అనంతరం ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా మడం తిప్పకుండా ఆసరా తమ ఖాతాల్లో జమ చేసినందుకు సంతోషంతో మహిళా అక్కాచెల్లెళ్ళు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాబిషేకం చేసి జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించి మళ్ళీ జగనన్నే రావాలి మా బ్రతుకులు మారాలి అంటూ హర్షం వ్యక్తం చేశారు.

కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ జగనన్న పాలన జనరంజకంగా ఉందని ఆయన పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని దానికి ప్రధాన కారణం మేనిఫెస్టో హామీల్లో 99.5 శాతం అమలు చేసి నిబద్ధత చాటుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని,అందించే ఆ సంక్షేమ పథకాలు కూడా అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంతృప్తి స్థాయి లో అందించడం ఆయన ధ్యేయం అని,ఆయన ఈ నాలుగున్నర ఏళ్ళలో 99.5 శాతం అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పథకాలు అందించిన జగనన్న కు సంతృప్తి లేదు ఇంకా పథకం అందని ఒక్కరైనా ఉన్నారేమో అనే ఆలోచనతో జగనన్న సురక్ష - జగనన్న ఎందుకు కావాలి - జగనన్నే భవిష్యత్తు అనే నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి గడప గడపకు వెళ్ళి ప్రజలు సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారం చేయడం జరిగిందని,జగనన్న పాలనలో డిబిటీ నాన్ డిబిటీ రూపంలో పేదలకు రూ.4.21 లక్షల కోట్ల మెర పాలనను వికేంద్రీకరణ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే సేవలన్నీ అందిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి విప్లవాత్మక సంస్కరణలు తో ప్రగతి పథంలో ప్రతీ గ్రామంలో వార్డు లలో సుపరిపాలనతో అగ్రభాగాన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిలబెట్టిన గొప్ప నాయకులు జగనన్న అని,ఆయన పాలన కోసం మనం చెప్పుకోవడం విదితమే అయిన ఆయన పాలనను పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా చేసారని,దేశ ప్రధాని మంత్రి మోదీ సైతం మెచ్చుకోవడం జరిగింది అని,ప్రజలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్న కు ఉందని,తండ్రి సంపాదించిన ఆస్తులకు వారసులు ఉన్న ఈరోజుల్లో తండ్రి ప్రజా పాలన ఆశయాలకు అనుగుణంగా సేవా వారసత్వం పునతిపుచ్చుకున్న గొప్ప నాయకుడు జగనన్న అని,కరోనా సమయంలో కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలు అందించారని,మహిళలు సాధకారికత తో మహిళలే మహారాణులు ని చేసిన ఘనత ఒక్క జగనన్నదే అని,ఆయన మహిళా పక్షపాతి కనుక వైసిపి ప్రభుత్వం లో అన్నింటా మహిళలకు పెద్దపీట వేసారని,రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆయన పక్షాన నిలబడి ఫ్యాన్ గుర్తు పై ఓటేసి ఆయన్ని గెలిపించాలని జగనన్న ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలి లో నన్ను యంయల్ఏ గా గెలిపించాలని పిలుపునిస్తూ మాట్లాడారు.

అనంతరం 3000 వేలు మంది మహిళా అక్కాచెల్లెళ్ళు కోసం అవంతి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును ఆయన మొదటి నుంచి చివరి వరకు ఉండి వడ్డన చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు - 1,వ వార్డు వైసిపి శ్రేణులు - సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు - కార్యకర్తలు - సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తికి నిలయంగా షోటోకాన్ కరాటే అసోసియేషన్



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** కరాటే, షాడో, కుంగ్ ఫూ వంటి క్రీడలు నేర్చుకోవడం ద్వారా యువత మానసిక ఉల్లాసానికి, వ్యక్తిగత భద్రతకు, ఉద్యోగ అవకాశాలకు నాంది పలుకుతాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.

అసోసియేషన్ ఆఫ్ షాడో వారియర్స్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చీఫ్ కోచ్ ఎమ్. వెంకట రమణ యాదవ్ సౌజన్యంతో గత 30 ఏళ్లుగా ఎంతోమంది విద్యార్థులను ఆణిముత్యాలుగా తయారు చేశారని గంటా నూకరాజు అన్నారు. కరాటేలో అత్యున్నత నైపుణ్యం సంపాదించిన విద్యార్థులకు ఎల్లో, గ్రీన్, బ్లాక్ బెల్ట్‌లను ప్రదానం చేశారు. అందులో ఈ అసోసియేషన్ నుండి హాజరైన విద్యార్థులు ఎక్కువ ప్రతిభ కనబర్చారని చెప్పారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందనసభకు గంటా నూకరాజు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. గత 30 ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తూ, విశిష్ట సేవలు అందిస్తూ, ఎంతోమంది యువతకు కరాటే, షాడో లో నైపుణ్యం అందిస్తున్న వెంకటరమణ యాదవ్ సేవలు మరువలేనివని అన్నారు. ఇలాంటి శిక్షణ ద్వారా పిల్లలు మానసిక వత్తిడికి లోను కాకుండా ఉంటారని, ఏకాగ్రతతో చేసే పనిపై దృష్టి పెడతారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కల్పనకు మెరుగైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. నాకు కూడా ఇలాంటి క్రీడలు అంటే చాలా ఇష్టమని చెప్పారు. చిన్నవయస్సు నుండే జిమ్ కి వెళ్ళేవాడినని గంటా నూకరాజు గుర్తుచేశారు. బాడీబిల్డర్ గా, బాక్సింగ్ లో స్టేట్ చాంపియన్ గా, పవర్ లిఫ్టింగ్ లో జాతీయ స్థాయిలో రన్నర్ గా గెలిచానని అన్నారు. రాజకీయాల్లో బిజీగా ఉండటంతో వాటిని పక్కన పెట్టానని చెప్పారు. మీ గురువు ఎమ్. వెంకటరమణ యాదవ్ అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకొని, ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని చెప్పారు. మీకు మంచిపేరు రావాలని, ఊరుకి, కన్న తల్లిదండ్రులకు మంచి గౌరవాన్ని తీసుకొని రావాలని అన్నారు. మీకు నాయొక్క సహాయసహకారాలు అనుక్షణం ఉంటాయని గంటా నూకరాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇతర కోచ్ లు ఉమ్మిడి నర్సింగరావు, సరవకోట శ్రీను, మరియు స్థానిక వైద్యులు డా. ముమ్మిడిశెట్టి ఆదిత్య, స్థానిక నాయకులు కొక్కిరి అప్పన్న పాల్గొన్నారు.

# షావుకారు విజయలక్ష్మి నేతృత్వంలో నేత్రపర్వంగా సాగిన, శాస్త్రీయ నృత్య పోటీలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కల్చరల్ ఆర్ట్ ప్రమోషన్స్( క్యాప్స్) ఆధ్వర్యంలో, అఖిలభారత శాస్త్రీయ నృత్య పోటీలు, స్థానిక కళాభారతి ఆడిటోరియంలో, అత్యంత వైభవోపేతంగా జరిగాయి. నృత్య కళాకారుణుల, తలుకులతో, వ్యాఖ్యాతల ప్రశంసలతో, వందలాది నర్తకిమణుల లాస్యాలతో, కెమెరా ఫ్లాష్‌లతో, ఆడిటోరియం ప్రాంగణం ఓ పండగ శోభ సంతరించుకుంది.

ముగ్ధ మనోహర. నృత్య సుందరాంగులు ఎందరో. ఒకే వేదికపై తమ తమ లాస్య ప్రతిభను కనబరిచిన ఆ క్షణాలలో ఆహుతులు పరవశించి పోయారు. ఆల్ ఇండియా డాన్స్ కాంపిటీషన్స్ నేషనల్ అవార్డ్స్2024 పేరిట. నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుధా, కళా మరియు పరమాత్ములు.. జడ్జిలుగా వ్యవహరించారు.. కార్య నిర్వాహకురాలు. షావుకారి విజయలక్ష్మి మాట్లాడుతూ. గత



సంవత్సరము కంటే ఈ సంవత్సరంలో. చాలా ప్రాంతాల నుండి ఎక్కువ మంది స్టూడెంట్స్ హాజరయ్యారని తెలియజేశారు. అతిథిగా విచ్చేసిన బత్తిన విక్రమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఒకే వేదికపై అన్ని డాన్స్ స్కూల్స్ వారి వారి టీచర్స్ ఆయా స్టూడెంట్స్ తో కలిపి నిర్వహించడం అమోఘమని. విజయలక్ష్మిని అభినం దించారు. జూనియర్స్ సబ్ జూనియర్స్. విభాగాలుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 43వ వార్డు కార్పొరేటర్. పి ఉషశ్రీ. ప్రముఖ గైనకాలజిస్ట్ దేదీప్య.. చేతుల మీదుగా గెలుపొందిన నర్తకి మణు లకు దుశ్శాలవులతో సత్కరించి బహుమానాలు అందజేశారు.. అలాగే డాన్స్ టీచర్స్ ని కూడా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో. తేజశ్రీ, భాగ్యశ్రీ, ప్రమీల, ఎన్ ప్రసాద్, వి రోజా- ఎం రోజా,ఎం.పావని- వర్షిని, ఎం శ్రీనివాసరావులు పాల్గొని ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహించిన షావుకారు విజయలక్ష్మికి అభినందించి దుశ్శాలువలతో సత్కరించారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676